నేటి దినపత్రిక
సూర్య
ప్రకాశం
బాపట్ల
శుక్రవారం
12 జనవరి
2024
పేజీలు 12

# బూచేపల్లి ఇన్.. మద్దిశెట్టి అవుట్

**మూడో జాబితాలో కనిపించని జంకె పేరు - మద్దిశెట్టికి హ్యాండ్ ఇచ్చిన సీఎం**

**ఉమ్మడి ప్రకాశంలో అయిదు నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిల మార్పు పూర్తి**

**నాలుగో జాబితాపై ప్రకాశం నేతల్లో తీవ్ర ఉత్కంఠ**

సూర్యప్రతినిధి, ఒంగోలు

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌ల మార్పులో దర్శి ఇన్‌ఛార్జిగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని నియమించారు. గురువారం వైకాపా కేంద్ర కార్యాలయం ఇన్‌ఛార్జిల మార్పుపై మూడో జాబితాను విడుదల చేసింది. దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి 2019 ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండటంతో మద్దిశెట్టి వేణుగోపాల్ దర్శి వైకాపా అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అనతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో బూచేపల్లి, మద్దిశెట్టి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈక్రమంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తాను దర్శి నుంచి పోటీ చేసేందుకు అధిష్టానం గట్టిగా తన వాదనను వినిపించారు. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన మద్దిశెట్టి వేణుగోపాల్‌కు కాకుండా రాబోయే ఎన్నికల్లో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని దర్శి నుంచి పోటీ చేయించేందుకు వైకాపా ఇన్‌చార్జ్‌గా నియమించింది. అయితే మూడో జాబితాలో దర్శి లాంటి పరిస్థితి ఉన్న మార్కాపురం ఇన్‌చార్జ్‌గా జంకె వెంకట రెడ్డిని ప్రకటిస్తారని ఆయన ప్రకటన అధికారిక లాంఛనమని భావించారు. ఈ తరుణంలో మూడో జాబితాలో ఆయన పేరు లేకపోవడంతో మారోసారి మార్కాపురం ఇన్‌ఛార్జి విషయంలో ప్రతిష్టంభన నెలకొంది. వైకాపా అధిష్టానం విడుదల చేసిన మూడు జాబితాల్లో కొండపి ఇన్‌చార్జ్‌గా మంత్రి ఆదిమూలపు సురేష్,





మిగతా 3లో

## రాబోయేది వైకాపా.. కాబోయే ఎమెల్యే శివన్న: జంకె



12 లో...






## సంగం డైరీ మాజీ ప్రెసిడెంట్ ఆకస్మిక మృతి



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం కారుమూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు కారుమూరు సంఘం డైరీ మాజీ ప్రెసిడెంట్ గొట్టిపాటి సుబ్బారావు (80) గురువారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈయన 10 సంవత్సరాల పాటు కారుమూరు పంచాయ తీలోని సంఘం డైరీ పాలకమండలి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై పాలన కొనసాగించారు. గ్రామంలో వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులుగా పార్టీకి ఎనలేని సేవలను అందించారు. ఈయన మృతికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, బాపట్ల అర్బన్ డెవల ప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి బానుకోటి, రామాయణం రత్తయ్య, బసవ పున్నయ్య, యరగళ్ల లక్ష్మయ్య లు సుబ్బారావు మృతి పట్ల సంతాపం తెలిపారు.

## పెన్షన్ దారులకు దుప్పట్లు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం బోలాయపాలెం గ్రామంలో పింఛన్ దారులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముం దుగా ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి గ్రామంలో ఉన్న వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పింఛన్ దారులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్, మండల పార్టీ కన్వీనర్ ఏడుకొండలు, మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారామిరెడ్డి, గ్రామ సర్పంచ్ కేసన లక్ష్మీ భావన్నారాయణ, జిల్లా కార్యదర్శి మందపాటి పరమా నంద కుమార్ ,యారం బాబూరావు ,సాగర్ ,నాగరాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం పంచాయతీలో నూతనంగా మంజూరైన వారికి గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి పెన్షన్లు ను గురువారం అందజేశారు.గ్రామానికి చెందిన అమీర్ కు మంజూరైన పెన్షన్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి వాలేంటర్ హరి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాలి బాల్ ఆటలు ప్రారంభం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఎం వి రాజుపాలెం హైస్కూల్లో అడుదాం ఆంధ్రా కార్యక్రమంను గురువారం ప్రారంభించారు. దీనిలో బాగముగా వాలీబాల్ ఆటలు గ్రామ సర్పంచ్ నక్కా లలితకుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి ఏలీషాబాబు ,కర్లపాలెం -2 ఎంపిటీసీ అసిఫ్ అలీ ,మండల కో ఆప్షన్ మెంబెర్ అమీర్ బేగ్ ,ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి ,ఫిజికల్ డైరెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశ ప్రజలందరికీ ఆదర్శనీయుడు: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశ ప్రజలందరికీ ఆదర్శనీయుడని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ జీవిత చరిత్రపై సాంఘిక సంక్షేమ సాధికారతశాఖ, డి ఆర్ డి ఏ అధికారులు గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహించారు. అంబేద్కర్ జీవితంపై ఏర్పాటు చేసిన చిత్రాల ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ముందుగా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సువిశాల భారతదేశంలో ఎన్నో సామాజిక వర్గాలు ఉన్నప్పటికీ ప్రజలంతా ఐకమత్యంతో ఉండడం రాజ్యాంగ ద్వారానే సాధ్యమని జిల్లా కలెక్టర్ చెప్పారు. పేదరికంలో జన్మించినప్పటికీ అన్ని పరిస్థితులను అధిగమించడం.చదువుతూనే ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని నింపారన్నారు. ఇష్టంగా చదువుకుంటే ఎంత ఉన్నత స్థాయికి ఎదగవచ్చో చేసి చూపారన్నారు. విద్యావేత్తగా ఎదిగి దేశానికి అవసరమైన రాజ్యాంగాన్ని రూపొందించే డ్రాఫ్టింగ్ కమిటీకి



చైర్మన్ గా వ్యవహరించారని ఆయన తెలిపారు. ఎన్నోసార్లు చట్ట సవరణలు జరిగినప్పటికీ భారతదేశం ఐక్యమత్యంగా ఉండేలా రాజ్యాంగాన్ని తయారు చేయడం ఎంతో గొప్ప విషయమని ఆయన అభివర్ణించారు. దేశానికి మార్గ నిర్దేశకులుగా చరిత్రలో నిలిచిపోయారని కితాబిచ్చారు. విద్యనభ్యసించడం ప్రారంభం నుంచి భారత రత్న అవార్డు సాధించే వరకు ఆయన చేసిన కృషి నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడానికి మనమంతా పునరంకితం కావాలన్నారు. బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యులు కోన రఘుపతి మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అంబేద్కర్ మార్గంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నడుస్తున్నారని వివరించారు. సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చారని తెలిపారు. ప్రజలకు స్ఫూర్తిగా నిలిచిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ సేవలకు ప్రతిరూపంగా స్మృతి వనాన్ని నిర్మించడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ జీవిత చరిత్ర ఫొటో ఎగ్జిబిషన్లు, తదితర కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకట రమణ, సాంఘిక సంక్షేమ సాధికారతశాఖ అధికారిని జె.రాజాదిబోరా, డి ఆర్ డి ఏ పీడీ సిహెచ్ కృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ, డి ఎస్ ఓ విలియమ్స్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, వైసీపీ నాయకులు ఐ.మాల్యాద్రి, ఎస్సీ సంఘాల నాయకులు చారువాకా, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న సంయుక్త కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో సంక్రాంత్రి సంబరాలను తెలుగు సంస్కృతి సంప్రదాయా లను ఉట్టిపడేలా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సి.హెచ్. శ్రీధర్ అధికారులు ఆదేశించారు.గురువారం కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్ లో సంక్రాంతి సంబరాలు నిర్వహణపై జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో సంక్రాం తి సంబరాలు నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా కలెక్టరేట్ ప్రాంగణాన్ని సుందరంగా తయారు చేయాలని ఆయన చెప్పారు. ఉద్యోగులకు క్రీడా పోటీలను నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలను నిర్వహించాలని



ఆయన చెప్పారు.ఈ సమావేశంలో డి ఆర్. డి.ఎ . ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ , డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్. డిఎం.హెచ్.ఓ విజయమ్మ , గృహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాదు, పంచాయ తీరాజ్. ఎస్.ఇ హరి నారాయణ, పౌరసరఫరాలశాఖ డి.ఎస్.ఓ విలియమ్స్, డిఎం శ్రీలక్ష్మి, పాల్గొన్నారు.

### మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో
## సంక్రాంతి సంబరాలు



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో అలరించి పలు సాంస్కృతిక కార్యక్రమాలైన కోలాటం, భోగి మంటలు, రంగవల్లులు వివిధ రకాల నృత్య ప్రదర్శనలతో అలరించారు. కాలేజీ మేనేజ్మెంట్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు లోనే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ముందు ఉండాలని అన్నారు.మానం. మల్లేశ్వరి జడ్జిగా వ్యవహరించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎంపిక చేశారు. కళాశాల యాజమాన్యం విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రటరీ మానం నాగేశ్వంరావు, వైస్ ప్రెసిడెంట్. దోప్పలపూడి రామ్మోహన్రావు, గెల్లి దిలీప్ కుమార్, కరస్పాండెంట్ జాయింట్ సెక్రెటరీ కొమినేని హరి పద్మ ప్రసాద్, ట్రెజరర్. తాళ్ళూరి రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు వైస్ ప్రిన్సిపాల్ ఐ.హరిత,విభాధిపతులు,అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విద్యార్థికి నగదు,వింగ్స్ ఆఫ్ ఫైర్ పుస్తకం బహుమతి

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల లో 9938 ఏపీ ఎంసెట్ ఉత్తమ ర్యాంకు సాధించిన సయ్యద్ సాజీర్ అనే చీరాల పట్టణానికి చెందిన విద్యార్థి కి మానవత విద్యా ప్రోత్సాహం లొ భాగం గా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ బాపట్ల కోశాధికారి , బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల లో రసాయనిక శాస్త్ర విభాగం లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వంకాయలపాటి హరిబాబు 5,350 రూపాయలు నగదు వింగ్స్ ఆఫ్ ఫైర్ పుస్తకం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ చేతుల మీదుగా అందచేశారు . మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ అన్నారు .ఈ కార్యక్రమం లో మానవత బాపట్ల డైరెక్టర్ కొమ్మినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు .వింగ్స్ ఆఫ్ ఫైర్ అనే పుస్తకం 1999లో భారత మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ జీవితచరిత్ర. దీనిని కలాం, అరున్ తివారీలు వ్రాసారు. ఈ పుస్తకంలో ఆయన ప్రారంభ జీవితం, ఇండియన్ స్పేస్ సెంటర్, మిస్సైల్ కార్యక్రమాలలోకి వెళ్ళడానికి కావలసిన కృషి, కష్టాలు, ధైర్యము, అదృష్టం గూర్చి వివరించారు. ఈ పుస్తకంలో తన కెరీర్,



చెన్నైలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేషన్ చేసిన తరువాత కాలం, ఇండియాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ లో ప్రోటోటైప్ హోవర్ క్రాఫ్ట్ తయారీకి తనను కేటాయించుట గూర్చి వివరించారు. తరువాత ఆయన ఇస్రోకు వెళ్ళి విక్రమసారభాయి స్పేస్ సెంటరులో సహకారం గూర్చి, మొదటి స్పేస్ లాంచ్ వెహికిల్ ప్రోగ్రాం ప్రారంభించుట గూర్చి వ్రాసారు. 1990లలో, 2000 ప్రారంభంలో కలాం డి.ఆర్.డి.ఓకు వెళ్ళుట గుర్చి అచట ఇండియన్ న్యూక్లియర్ వెపన్స్ కార్యక్రమాల నిర్వహణ గూర్చి, ధర్మోన్యూక్లియర్ ఆయుధాల ప్రకతి గూర్చి, అగ్ని క్షిపణి గూర్చి వివరించారు. వింగ్స్ ఆఫ్ ఫైర్ పుస్తకం యువతలో స్ఫూర్తి నింపుతుందని సయ్యద్ సాజీర్ కు బహుమతిగా ఇచ్చారు.

## అంబేద్కర్ ఆశయాలను అమలుపరుస్తున్న జగనన్న



రేపల్లె,మేజర్‌న్యూస్: సమగ్ర సామాజిక న్యాయ విధానాల అమలుపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టి సారించారని ఉమ్మడి గుంటూరు జిల్లా డి.సి.ఎం.ఎస్ చైర్ పర్సన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మదన్ అన్నారు.గురువారం స్థానిక నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడు తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి సామాజిక వర్గం ఆర్థికంగా అభివృద్ధి చెంది ఉన్నత స్థితిలో ఉండాలని అకాంక్షతో ప్రతి సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి ఆర్థిక స్థితిగతులను మార్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. గత పాలకులు బీసీ



కులాలను ఓటు బ్యాంకు కోసమే ఉపయోగించుకున్నారని నేడు బీసీ కులాలను అగ్రస్థానంలో నిలిపి జగనన్న బీసీల పక్షపాతని నిరూపించుకున్నారని ఆమె తెలిపారు. సామాజిక న్యాయం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అలుపెరగని పోరాటం చేశారని దేశం యొక్క విభిన్న స్వరూపాన్ని గుర్తించి శతాబ్దాలనాటి వివక్షణను తొలగించే లక్ష్యంతో అణగారిన వర్గాల కొరకు నిస్వార్థంగా పోరాడారని ఆమె అన్నారు. అంతటి మహోన్నతమైన వ్యక్తి జీవితాన్ని చాటి చెప్పేలా విజయవాడ నడిబొడ్డున 400 కోట్ల వ్యయంతో అంబేద్కర్ స్మృతి వనం ఏర్పాటు చేసి ఆ మహనీయుని 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి అంబేద్కర్ ఆశయాలను చాటిచెప్పుతున్న మహోన్నతమైన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్మృతి వనం వద్ద గ్రంథాలయం మ్యూజియం అంబేద్కర్ సూక్తులతో గ్యాలరీ కన్వెన్షన్ సెంటర్ మినీ థియేటర్ ఫుడ్ కోర్ట్ వాటర్ ఫౌంటెన్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 19వ తేదీన ప్రారంభించు కుంటు న్నామని ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూల లు నుంచి వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# చిరు వ్యాపారులకు 'జగనన్న తోడు'...

**8వ విడత నిధులు విడుదల చేసిన సిఎం**






ఒంగోలు, మేజర్‌న్యూస్: సంప్రదాయ వృత్తిదారులకు, చిరువ్యాపారులకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తోడుగా ఉంటోందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. 'జగనన్న తోడు' పథకంలో భాగంగా ఎనిమిదో విడత లబ్ధిదారులకు రుణాలు, వడ్డీ మాఫీ డబ్బులను మంజూరు చేస్తున్న సందర్భంగా గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. అనంతరం ఈ పథకం లబ్ధిదారులకు రుణాల పంపిణీ, వడ్డీ రాయితీకి సంబంధించిన బ్యాంకు చెక్కులను వారు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం క్రింద అర్హులకు ఎటువంటి పూచీకత్తు లేకుండా ప్రతి ఒక్కరికీ బ్యాంకు ద్వారా రూ.10 వేల రుణ సహాయం ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. తిరిగి చెల్లించిన వారికి అదనంగా రూ.1000 లు కలిపి రూ.11000 లు రెన్యువల్ రుణం క్రింద ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎనిమిదవ విడతలో జిల్లాలో 18,166 మందికి రూ.19.22 కోట్ల రుణాలను అందిస్తున్నామన్నారు. అదే విధంగా ఈ విడతలో 24,171మంది లబ్ధిదారులకు రూ.46.95 లక్షల వడ్డీ రాయితీ కూడా జమ చేస్తున్నామన్నారు. మొత్తంగా జిల్లాలో 79,043 మంది లబ్ధిదారులు (యూనిక్) రెగ్యులర్గా రుణం పొందుతున్నట్లు ఆయన వివరించారు. ఈ పథకం క్రింద ఇప్పటి వరకు అన్ని విడతలో కలిపి 1,94,867 మందికి రూ.197.5 కోట్ల రుణాలను పంపణీ చేశామన్నారు. అదేవిధంగా అన్ని విడతలలో కలిపి 2,18,460 మందికి రూ.4.70 కోట్ల వడ్డీ రాయితీ లభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని వినియోగించుకుని మెరుగైన జీవనోపాధి పొందాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు. మేయర్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చిరు వ్యాపారులకు, చేతివృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మాధవి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయ్ కుమార్, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, మెప్మా పి.డి. రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బూచేపల్లి ఇన్.. మద్దిశెట్టి అవుట్

**మొదటి పేజీ తరువాయి** సంతనూతలపాడు ఇన్‌చార్జ్‌గా మంత్రి మేరుగ నాగార్జున, యర్రగొండపాలెం - తాటిపర్తి చంద్రశేఖర్, దర్శి - బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, అద్దంకి - పనెం హనిమిరెడ్డిలను ఇన్‌చార్జ్‌లుగా ఐదు స్థానాలలో మార్పులు చేపట్టారు. మిగిలిన నియోజకవర్గాలు నాలుగో జాబితాలో ప్రకటించే అవకాశం ఉండటంతో ఉమ్మడి ప్రకాశంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షులు సిహెచ్ కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. గురువారం సంఘ కార్యాలయంలో సంఘ సభ్యులు, ఉద్యోగుల సమక్షంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సెక్రటరీ వరకుమార్, ట్రెజరర్ విజయభాను, అసోసియేట్ ప్రెసిడెంట్ మసూద్‌అలీ, ఉపాధ్యక్షులు యం.గురుదేవి, రమణారెడ్డి టౌన్ అధ్యక్షులు కె.పాండురంగారెడ్డి, ఒంగోలు తాలూకా సెక్రటరీ డి.శ్రీకాంత్‌రెడ్డి, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలి**

**పోలీసు అధికారుల ప్రత్యేక శిక్షణలో జిల్లా ఎస్పీ మలిక గర్గ్**





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రత్యేక ప్రణాళికలతో ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ సూచించారు. ఎన్నికల ప్రక్రియ సహజవుగా జరిపేందుకు నిర్వర్తించాల్సిన ప్రామాణికాబద్ధ విధి విధానాలు, అమలు చేయాల్సిన నిబంధనల నియమావళి, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు తదితర అంశాలపై గురువారం ఒంగోలులోని డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్‌లో 3వ బ్యాచ్ పోలీస్ అధికారులకు సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక శిక్షణలో ఎస్పీ పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు. ఎన్నికల ప్రక్రియ సహజవుగా జరిపేందుకు నిర్వర్తించాల్సిన విధి విధానాలు, అమలు చేయాల్సిన నియమ నిబంధనలు, ప్రవర్తనా నియమావళి, ఎలక్షన్ సంబంధిత చట్టాలు మరియు నేరాలు, ఎన్నికల్లో నగదు, మద్యం అక్రమ రవాణా, అక్రమ ఆయుధాలు, ఇతర ప్రభావిత వస్తువులకు అడ్డకట్ట వేసే చర్యలు, సున్నితమైన, సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, పోలీస్ శాఖ తీసుకోవాల్సిన భద్రత చర్యలు, పటిష్ట బందోబస్తు ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. రాబోవు ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిపించేలా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎలక్షన్ నోటిఫికేషన్ వెలువడిన దగ్గరనుండి ఎన్నికలు పూర్తిస్థాయిలో ముగిసే వరకు ఎన్నికల కమిషన్ నియమ నిబంధన మేరకు తమకు కేటాయించిన విధులను అంకితభావంతో నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించుటకు కృషి చెయ్యాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఎస్‌బి డిఎస్పీ బి. మరియాదాసు, ట్రాఫిక్ డిఎస్పీ వి.శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ రామరాజు, మార్కాపురం డిఎస్పీ వీర రాఘవరెడ్డి, దిశ డిఎస్పీ సిహెచ్ శ్రీనివాసరావు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన బిల్లా చెన్నయ్య బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ మలిక గర్గ్‌ను మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య కలిశారు. సంఘ సభ్యులతో కలిసి గురువారం ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను బిల్లా చెన్నయ్య ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి లింగంగుంట కార్తీక్, కుంచాల వీరబ్రహ్మయ్య, మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేటేరు గ్రామపంచాయతీ, రేపల్లె మండలం

**టెండరు ప్రకటన**

బాపట్ల జిల్లా రేపల్లె మండలం పేటేరు గ్రామపంచాయింఒకి 01.04.2023 నుండి 31.03.2024 వరకు అవసరమైన సామానులు టెండరు పద్ధతిపై అందించుటకు దరఖాస్తులు కోరడమైనది. పూర్తి చేసిన దరఖాస్తులు ఈనెల 19వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పంపించాలి. దరఖాస్తుల పరిశీలన ఈనెల 20వ తేదీన జరుగును.

| వ.నెం. | పని వివరములు |
|---|---|
| 1. | ఎలక్ట్రికల్ సామాన్లు విడిభాగాలు |
| 2. | పిడబ్ల్యూఎస్ సామానులు విడిభాగాలు |
| 3. | చేతిపంపుల సామానులు విడిభాగాలు |
| 4. | స్టేషనరీ సామాన్లు అందించుట దరఖాస్తులు |

కార్యదర్శి,
గ్రామపంచాయితీ, పేటేరు.

# 'రా కదిలి రా' బహిరంగ సభలకు విశేష స్పందన

**జగన్‌ను గద్దెదించేందుకు ప్రజలంతా సిద్ధం**

**మీడియాతో టిడిపి నేతలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జగన్ అరాచక పాలన నుండి విముక్తి కల్పించేందుకు 'రా కదిలి రా' అంటూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన బహిరంగ సభలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేశారు.

గురువారం టిడిపి అసెంబ్లీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు కొటారి నాగేశ్వరరావు, పెళ్లూరి చిన్న వెంకటేశ్వర్లు, జంపాణి రామచంద్ర గౌడ్, బలగాని వెంకటేశ్వర్లు, ఆవుల శ్రీనులు మాట్లాడారు. ప్రజలతో పాటు ఉద్యోగులు కూడా జగన్ రెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సైకో పోవాలి, సైకిల్ రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాబోయేది తెలుగు దేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వమే ధనన్నారు.

రా కదిలి రా బహిరంగ సభలకు లక్షలాది మంది తరలివస్తున్నారనన్నారు. తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమన్నారు. రా కదిలి రా సభలను విజయవంతం చేస్తున్న ప్రతీ ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేటేరు గ్రామపంచాయతీ - రేపల్లె మండలం

**పోస్టుల భర్తీకి టెండరు ప్రకటన**

బాపట్ల జిల్లా రేపల్లె మండలం పేటేరు గ్రామపంచాయితీ పరిధిలో ఈ క్రింద ఇవ్వబడిన టెండరు పోస్టుల భర్తీకి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించటం జరుగుతుంది.

| వ.నెం. | పని వివరములు | పోస్టుల సంఖ్య |
|---|---|---|
| 1. | పారిశుద్ధ్య సిబ్బంది ఖాళీలు | 3 |
| 2. | మోటర్ ఆపరేటర్ (పైప్ లైన్ ఫిట్టర్లు) | 2 |
| 3. | చేతి పంపుల రిపేరు వర్కర్ | 1 |
| 4. | ఎలక్ట్రీషియన్ పోస్ట్ | 1 |
| 5. | పారిశుద్ధ్య ట్రాక్టర్ డ్రైవర్ పోస్ట్ | 1 |

పై పోస్టులకు గాను 01.04.2023 నుండి 31.03.2024 వరకు టెండరు పద్ధతిపై పని చేయుటకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 19వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తులు పరిశీలన ఈనెల 20వ తేదీన ఉంటుంది. పూర్తి వివరాలకు గ్రామపంచాయితీ కార్యాలయంలో సంప్రదించగలరు.

కార్యదర్శి,
గ్రామపంచాయితీ, పేటేరు.

## పేటేరు గ్రామపంచాయతీ - రేపల్లె మండలం టెండరు పోస్టుల భర్తీకి ప్రకటన

రేపల్లె, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా రేపల్లె మండలం పేటేరు గ్రామపంచాయితి పరిధిలో ఈ క్రింద ఇవ్వబడిన టెండరు పోస్టుల భర్తీకి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించటం జరుగుతుంది

| వ. నెం. | పనివివరములు | పోస్టుల సంఖ్య |
|---|---|---|
| 1. | పారిశుద్ధ్య సిబ్బంది ఖాళీలు. | 3 |
| 2. | మోటర్ ఆపరేటర్ (పైప్ లైన్ ఫిట్టర్లు) | 2 |
| 3. | చేతి పంపుల రిపేరు వర్కర్. | 1 |
| 4. | ఎలక్ట్రీషియన్ పోస్ట్. | 1 |
| 5. | పారిశుద్ధ్య ట్రాక్టర్ డ్రైవర్ పోస్ట్. | 1 |

పై పోస్టులకు గాను 01.04.2023 నుండి 31.03.2024 వరకు టెండరు పద్ధతిపై పనిచేయుటకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తులు పరిశీలన ఈనెల 20వ తేదీన ఉంటుంది. పూర్తి వివరాలకు గ్రామపంచాయితి కార్యాలయంలో సంప్రదించగలరు. కార్యదర్శి గ్రామపంచాయితీ, పేటేరు.

## మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: సంక్రాంతి పురస్కరించుకొని గుడిపాటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంటును సర్పంచ్ కటికల రిబ్కా, వెంకతరత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ తను ఉత్సాహపరిచేందుకు వైసిపి నాయకులు కటికల వెంకట రత్నం యువతతో కలిసి క్రికెట్ ఆడారు. అనం తరం ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో ఆత్మవి శ్వాసాన్ని నింపుతాయని అన్నారు. అలానే ఆంధ్రప్రదేశ్లో అత్యంత ఘనంగా నిర్వహించుకునే సంక్రాంతి పర్వది నాన్ని పురస్కరించుకొని యువత ఆటల్లో రాణించేందు కు వీలుగా ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగేశ్వరరావు, సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు స్వామి వివేకానంద లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు అంతర్జాతీయ గుర్తింపు పొందిన మనం ఫౌండేషన్ వారిచే స్వామి వివేకానంద లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు-2024 గురువారం ఆన్లైన్ ద్వారా ప్రదానం చేశారు. 12 జనవరి స్వామి వివేకానంద పుట్టినరోజు సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేయడం జరిగిందని సంస్థ అధ్యక్షులు లాయర్ చక్రవర్తి తెలియజేశారు. డాక్టర్ మొర్రి పిచ్చయ్య ఉపాధ్యాయునిగా పనిచేస్తూ యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్థాపించి తద్వారా గత 20 సంవత్సరాలుగా సమాజంలోని యువతకు మోటివేషన్ తరగతులు బోధిస్తూ విజయం వైపుకు నడిపిస్తున్నారు. వీరి ఉపన్యా సాలతో యువత నూతన ఉత్తేజంతో ముందుకు వెళ్తున్నారు. పిచ్చయ్య మాట్లాడుతూ భారత ప్రభుత్వం 1984 సంవత్సరంలో వివేకానంద పుట్టినరోజును లిభారతీయ యువజన దినోత్సవంగా ప్రకటించింద ాన్నారు. వివేకా నంద భారతదేశంలోనే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్ లో పర్యటించి వేదాంతం, యోగా గురించి ఉపన్యాసా లు ఇచ్చారు. 'లేండి, మేల్కొనండి గమ్యం చేరేదాకా ఆగ వద్దు' అనే నినాదంతో భారతదేశంలోని యువతను విజయం వైపుకు ఉత్తేజపరిచారన్నారు. మొర్రి పిచ్చ య్య కు పలువురు ప్రముఖులు అభినందన లు తెలిపారు.

## నేడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మార్టూరు, మేజర్‌న్యూస్: 1993-94లో కొలలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఈనెల 12వ తేది శుక్రవారం ఉదయం కోలలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతుంది అని కోలలపూడి సర్పంచ్ ఎం సతీష్ కుమార్ తెలిపారు. సంక్రాంతి పండగ సందర్భంగా 10 వ తరగతిలో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఆత్మీయ సమ్మేళనానికి రావాలని పిలుపునిచ్చారు.

# చిరు వ్యాపారులకు అండగా జగనన్న తోడు



బాపట్ల, మేజర్‌న్యూస్: చిరు వ్యాపారులు, సంప్రదాయ వృత్తిదారులకు జగనన్న తోడు పథకం ఎంతో అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. జగనన్న తోడు పథకం కింద చిరు వ్యాపారులు, సంప్రదాయ వృత్తిదారులకు నగదు పంపిణీ కార్యక్రమాన్ని తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా గురువారం బటన్ నొక్కి ప్రారంభించారు. తదుపరి జిల్లాలోని లబ్ధిదారులకు స్థానిక కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో చెక్కు రూపంలో నగదును జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి చేతుల మీదుగా అందజేశారు.నిరుపేదలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వీధి వ్యాపారులుగా ఎంతో ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం తోడుగా నిలిచిందన్నారు. అలాంటి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జగనన్న తోడు పథకం కింద గతంలో లబ్ధి పొందిన మహిళలకు వడ్డీ రాయితీ సొమ్ము రూ.60.20 లక్షలను నేరుగా 24,953 మంది మహిళల బ్యాంకు ఖాతాలకు విడుదల చేసిందన్నారు. అలాగే ఎనిమిదో విడత కింద జగనన్న తోడు పథకం ద్వారా 12,042 మంది మహిళల బ్యాంకు ఖాతాలకు నేరుగా రూ.12.74 కోట్లు నిధులు విడుదల చేసిందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సిహెచ్ కృష్ణ, ఎల్ డి ఎం శివకృష్ణ, డి ఆర్ డి ఎ, మెప్మా అధికారులు, ఆర్పీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బీసీల పుట్టినిల్లు



రేపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బీసీల పుట్టినిల్లు బీసీలకు టిడిపిలోనే న్యాయం జరిగిందని రాష్ట్ర చేనేత విభాగం నాయకులు జీవి నాగేశ్వరరావు అన్నారు గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీల పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ పుస్తకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు కేటాయించిన 75760 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. ఆదరణ లాంటి 30కి పైగా బీసీ సంక్షేమ పథకాలను రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు కేటాయించిన రిజర్వేషన్లు 34 శాతం నుండి 24% తగ్గించి 16,800 రాజ్యాంగ బద్ధ పదవులకు దూరం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 14 లక్షలు ఎకరాల భూములను కబ్జా చేశారని అందులో అత్యధిక శాతం బీసీలకు చెందిన పొలాలు ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 70 వేలకు పైగా బీసీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా మరోసారి బీసీలను మోసం చేశారని ఆరోపించారు. 13 బీసీ భవనాలు 1187 కమ్యూనిటీ హాల్ నిర్మాణం నిలిపివేసి జగన్ రెడ్డి మరోసారి బీసీలను మోసం చేసే ప్రక్రియను ప్రారంభించారని ప్రతి బీసీ లెక్కల ఆధారం చేసుకుని జగన్ రెడ్డి బీసీలను ఏ విధంగా మోసం చేస్తున్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఆసన్నమైందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు కొక్కిలిగడ్డ వెంకటేశ్వర రావు, తేజ, తాడిపత్రి మల్లికార్జునరావు, చెన్ను కోటేశ్వరరావు, వాక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మం డలం యాజలి గ్రామంలోని గుంట్రెడ్డి రామయ్య గుంట్రెడ్డి అప్పయ్య , పుప్పాల బసవయ్య గార్ల స్మారక వృద్ధాశ్ర మంలో బాపట్ల ఫోరం ఫర్ బెటర్ అధ్యక్షుడు పిసి సాయిబాబా తండ్రి గారైన కీర్తిశేషులు పుప్పాల వెంకటరావు గారి వర్ధంతి సంద ర్భంగా వృద్ధులకు అన్నదానము ఫ్రూట్స్ , స్వీట్స్ పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమ ంలో గ్రామ ఉప సర్పంచ్ ఇక్కుర్తి శ్రీనివాసరావు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సంఘం ఏఐటీయూసీ విజయపరంపర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో మున్సిపల్ కార్మికుల సమ్మెను విజయవంతం చేసిన మున్సిపల్ కార్మికుల నాయకులకు, సిపిఐ ఏఐటీయూసీ నాయకులు అభినందలు తెలియజేసి స్వీట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు.సింగరకొండ, ఎఐటీయూసీ జిల్లా నాయకులు జెబి శ్రీధర్, సిపిఐ బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి దుండి కనకారెడ్డి, ఏఐటియూసి అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుబ్బారావు , మున్సిపల్ కార్మిక సంఘంనా యకులు, కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కన్నీరు సింగరకొండ మాట్లాడుతూ సెక్రటరేట్ నందు మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ నేతలతో మరియు సోదర సంఘాలతో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్ బాబు, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణా రెడ్డి స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి ఉమ్మడి చర్చలు జరిగాయి. ఇందులో 15వేలు స్థానంలో 21వెయి మూల వేతనంగా మార్చుకొగలిగాము. దీనితో రేపు పి ఆర్ సి లో ఫిట్మెంట్ కనీసం 30శాతం ప్రకటిస్తే 6వేలు వేతనం కార్మికుడికి పెరుగుతుంది. హెవీ,లైట్ వెహికల్ డ్రైవర్లకు 24 వేతనం వచ్చేలా చేశాం. యు జి డి,మలేరియా వర్కర్లకు,పార్క్ వర్కర్లకు,సిల్ట్,ట్రాక్టర్ క్లీనర్ల కు,కెనాల్ వర్కర్స్,పార్కు వర్కర్లను, టాయిలెట్ వర్కర్లకు ఇలా 10 క్యాటగిరీల వర్కర్లకు వారి వేతనాలకు మూలవేతనం ం 6000 పెరిగింది.కలపి ఈవేతనంపై 12వ పి ఆర్ సి లో పిట్మెంట్ పెరుగుతుంది.అలాగే వాటర్ వర్క్స్, బోర్ వెల్, పంప్ ఆపరేటర్స్,లీక్ ఆపరేటర్స్, కంప్యూటర్ అసిస్టెంట్స్, ఎలక్ట్రిషన్స్,లైటింగ్ సెక్షన్స్,మెకాని కల్ తదితర సెక్షన్స్ వారు జి ఓ నెం 7లో చేర్చి వీరిని 21వేల వేతనం క్రింద,18,500 క్రింద మార్చను 10 రోజులలో ముగ్గురు ఐఏఎస్ లతో కూడిన కమిటీ వేస్తారు. ఆమేరకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు. సరెండర్ లీవ్ ల ఎంక్యాష్మెంట్, జిపిఎఫ్ ఖాతాలు తెరుస్తామన్నారు. క్వాలిఫికేషన్ బట్టి నేచర్ ఆఫ్ వర్క్ లో ఉన్నవారిని ఆస్థానాల్లో భర్తీకి అంగీకరించారు. సర్టిఫికేట్స్ లేనివారికి స్కిల్డ్ డెవల ప్మెంట్ ప్రోగ్రామ్ నడిపి వారి స్థానాల్లో వేతనాలు ఇస్తామన్నరు.

## ఉరి తాళ్లతో అంగన్వాడీల నిరసన



మద్దిపాడు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం వివిధ రూపాలలో నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి బంక సుబ్బారావు అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులోని దీక్షా శిబిరం వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారం 31వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బంకా సుబ్బారావు మాట్లాడుతూ అంగన్వా డీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అత్యంత పట్టుదలతో నిరవధికంగా సమ్మె కొనసాగిస్తున్నా రన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్య పరిష్కరించి, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం అంగన్వాడీలు ఉరితాళ్ళతో నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి ఎన్.ధనలక్ష్మి, నాయకులు నిషా, రాధా, రజిని, కోమలి, సౌజన్య, దేవుని, మీరాభి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెలో భాగంగా పాటలు పాడుతూ నిరసన




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు రెవెన్యూ కార్యాలయం వద్ద ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 31వ రోజున గురువారం సమ్మెశిబిరం కొనసాగింది.రాష్ట్ర ప్రభుత్వం కపట ప్రేమ నటిస్తుందని,ఒక పక్కన మహిళా పక్షపాతి ప్రభుత్వం అంటూ,మరో పక్కన అంగన్వాడీలను అణిచిపెడుతుందని,ఒంటికాలు మీద కొంగజపంగా ఉండి నిరసన తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ భట్టిప్రోలు మండల నాయకులు రమాదేవి, గృహలక్ష్మి,సూర్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రప్రభు త్వం మొండిగా వ్యవహరిస్తూ షోకాజు నోటీసులు ఇస్తు,బెదిరిం పులకు పాల్పడుతుందని వారు అన్నారు.సమ్మెను బలవంతంగా విరమింపచేయాలని చూస్తోందన్నారు.ఈ ప్రభుత్వానికి అంగన్వాడీలు మహిళలు అన్న విషయం గుర్తుందా లేదా మహిళల మీద కపటప్రేమను చూపిస్తు నటిస్తున్నారన్నారు.ఈ ప్రభుత్వం మొండివైఖరి మానుకొనకపోతే ఐక్యంగా అందరం బుద్ధి చెబుతామని అన్నారు.సిఐటియు భట్టిప్రోలు మండల కార్యదర్శి జి సుధాకర్ మాట్లాడుతూ అంగన్వాడీలను చర్చలకు పిలిచి సమ్మెను నివారించాలన్నారు.అంగన్వాడీల పోరాటాన్ని అణిచి పెట్టాలనుకుంటే మరింత పట్టుదలతో ప్రభుత్వంపై పోరాడడానికి అంగన్వాడీలు సిద్ధమవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్లు చెల్లమ్మ, సంధ్య,జాన్సునికిత,రత్నకుమారి, మమత,రజిత,లలిత పాల్గొన్నారు.

## 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మించడం చారిత్రాత్మక ఘట్టం



వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేసి ఈనెల 19వ తేదీన జాతికి అంకితం చేయనున్న వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళితులు ఎప్పుడు అండగా ఉంటారని గుడిపాటిపల్లి సర్పంచ్ కటికల రిబ్కావెంకతరత్నం అన్నారు. ఈ సందర్భంగా వెలిగండ్ల మండలం సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల కోసం ఆలోచించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. వైసీపీ నేత కటికల వెంకటరత్నం మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానంతో నిరంతరం పేదల కోసం పరితపిస్తూ పేద ప్రజలకు నవరత్నాలతో పథకాలు అందిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ బడుగు బలహీన వర్గాలు ఎప్పుడు అండగా ఉంటాయని అన్నారు. విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మించి దానిని ఈ నెల 19వ తేదీ జాతికి అంకితం చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా ఆ కార్యక్రమానికి మద్దతుగా గ్రామంలోని ప్రజల వద్ద నుండి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాపబత్తిని నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సుధకర్, వైసీపీ నాయకులు రవణ రెడ్డి, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి డిక్లమేషన్ కాంపిటేషన్‌లో గెలుపొందిన పేస్ విద్యార్థులు



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజిలో మై భారత్-వికసిత్ భారత్ అను అంశంపై డిక్లమేషన్ కాంపిటేషన్ జరిగింది. ఇందులో భాగంగా జిల్లాలో ఉన్న గవర్నమెంట్, ప్రైవేట్ విద్యా సంస్థల నుండి సుమారు 60 మంది పాల్గొన్నారు. ఈ డిక్లమేషన్ కాంపిటేషన్‌లో విద్యార్థులు వారి ప్రసంగాలు వినిపించారు. ఇందులో పి.సుస్మితా కిరణ్ ప్రథమ స్థానంలో గెలుపొందడం జరిగింది. ఈ విద్యార్థినీ పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం ఇసిఇ విభాగానికి చెందినది. పేస్ కాలేజి విద్యార్థిని విజయానికి హర్షిస్తూ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, ఏఓ యం.రమణ బాబు, ఎన్‌బిఎ కోఆర్డినేటర్ డా.టి.రామచైతన్య, డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎఫైర్‌సస డా.ఆర్.వీరాంజనేయులు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నెహ్రూ యువకేంద్రం ప్రకాశం జిల్లా, పేస్ ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

## జన విజ్ఞాన వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ



మార్కాపురం, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక సీతారామశాస్త్రి వైద్యశాలలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు డాక్టర్ బి.శరత్, వేమన డిగ్రీ కళాశాల గణిత అధ్యాపకులు జంకే సుబ్బారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్, ఎస్‌ఎండి రఫీ, ఉదయగిరి వెంకట్రావు, కొండేపోగు ప్రదీప్ కుమార్, ఆర్.విప్లవ కుమార్, కందుల నారాయణరెడ్డి, నాగేళ్ల రమేష్, జె శేఖర్, సంకుల అనిష్, పాల్గొన్నారు.

# జగన్ పాలనలో బిసిల అభివృద్ధి శూన్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీసులో సంతనూతలపాడు నియోజకవర్గ ఇంచార్జి బిఎన్ విజయ్ కుమార్ సూచనలతో ప్రభుత్వం రాష్ట్రంలో బీసీలకి చేస్తున్న అన్యాయాల మీద బీసీ నాయకులం దరూ గురువారం పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అడక స్వాములు మాట్లాడుతూ వైసీపీలో బీసీ నేతలకు, ప్రజలకు గౌరవం లేదు. పెద్దిరెడ్డి, విజయ సాయిరెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల ముందు బానిసలుగా తలవంచమని చెప్పారు. వైసీపీ బీసీ నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. డాక్టర్ సంజీవ్ లాగానే మరికొద్ది రోజుల్లో చాలా మంది బీసీ నేతలు వైసీపీని వీడనున్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలన మొదలు పెట్టినప్పటి నుంచి బీసీ సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతోందన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం తోటి బీసీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. సంక్షేమ పథకాల ద్వారా డబ్బులు అందజేస్తామని జగన్ రెడ్డి చెబుతుండగా, సీఎం చెబుతున్న దానికి భిన్నంగా ప్రజల ఖాతాలు ఖాళీ అవుతున్నాయి. బీసీ యువతకు సరైన విద్యా ప్రోత్సాహకాలు అందడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో అరాచకం కొనసాగుతోంది. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చిన్నాభిన్నం. సరైన నాయకత్వం లేకపోవడంతో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. యువతకు ఉద్యోగాలు లేవు, కొత్త పరిశ్రమలు లేవు, రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు కూడా ఆంధ్రప్రదేశ్‌ను విడిచిపెడుతున్నప్పుడు కొత్త పెట్టుబడులు ఆకర్షించబడలేదు. యువతకు ఉద్యో గాలు లేవు, కొత్త పరిశ్రమలు లేవు, రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు కూడా ఆంధ్రప్రదేశ్‌ను విడిచిపెడుతు న్నప్పుడు కొత్త పెట్టుబడులు ఆకర్షించబడలేదు. వైయస్ఆర్‌సిపి బీసీలకు రాజకీయ భవిష్యత్తు లేదుని తెలియజేశారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత: ఇన్స్పెక్టర్ సుధాకర్




బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్, నెహ్రూ యువ కేంద్ర , గుంటూరు వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా బాపట్ల పోలీస్ డిపార్ట్మెంట్ రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత అంటే రోడ్డు భద్రతా నియమాలు మరియు నిబంధనలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారించడం అని ప్రయాణికులు , పాదచారులు మరియు డ్రైవర్లు సురక్షితంగా ఉండేలా నైపుణ్యం తో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం రహదారి భద్రత యొక్క అతి ముఖ్యమైన అంశ మని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ మాట్లాడుతూ నిర్లక్ష్యపు డ్రైవింగ్ మద్యం సేవించి వాహనాలు నడపడం , సీటు బెల్టు ధరించక పోవ డం వంటి అనేక కారణాలు రోడ్డు ప్రమాదాలకు దోహదం చేస్తున్నాయని కావున ప్రమాదాలను నివారిం చడానికి పరిష్కారం చాలా అవసరమని తెలిపారు. కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి నిరంజన్ బాబు మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలను పాటించటం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు పోలీసు డిపార్ట్మెంట్ ద్వారా శిక్షణ కల్పించి వారి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం ఒక అద్భుతమైన అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులకు టీ షర్టు మరియు టోపీలు అందజేసి రోడ్డు భద్రత వారోత్సవాల ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలి లో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ కె. రాజేంద్ర ,అధ్యాపకులు , బాపట్ల పోలీసు డిపార్టుమెంటు వారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: చంద్రన్న సంక్రాతి సంబరాలలో భాగంగా గురువారం సంతనూతలపాడు మండలం గుమ్మళంపాడు గ్రామంలో సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి.ఎన్.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు కార్యక్రమం నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల కార్యక్రమంలో మెదటి బహుమతి జి.శిరీష, రెండవ బహుమతి వైష్ణవి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, నెప్పల కనకయ్య, తెలుగు మహిళ నాయకురాలు ఆరికట్ల సుమతి, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, బోడపాటి వెంకట రామయ్య, చంద్రశేఖర్, బోడపాటి రమణరావు, బోడపాటి పున్నారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కూడారై ఉత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసి యున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో,శ్రీ జనార్ధన స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో 21 వ వార్షిక ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గురువారం కూడారై ఉత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి సన్నిధిలోనున్న, గోదాదేవి సమేత శ్రీ రంగనాయక స్వామి వారాలకు తొలుత గం 5లకు బుర్లె రాజేశ్వరి చే తిరుప్పావై పాశుపరము లపై ప్రవచనం నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు వల్లూరి చరణ్ సాయి శర్మచే విశేష పూజలు జరిగాయి. అనంతరం10 సంవత్సరముల లోపు పిల్లలకు కృష్ణుడి గా,గోదాదేవిగా అలంకారాలు చేసి కూడారై ఉత్సవ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలచే కోలాటోత్సవం జరిగింది.తదుపరి కన్నెపిల్లలచే మరియు మహిళల చే గొబ్బి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలను ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లు మాటూరు లక్ష్మీ సుజాత,కోట సంధ్యారా ణి,ఆత్మూరి భవానిలు మరియు గౌరవ సలహాదారు బూర్లె అరుణకుమారి, కార్యవర్గ సభ్యులు మద్దుల నాగలక్ష్మి, తూనుగుంట్ల కన్యాకు మారి,కోట అరుణ,మాటూరు స్వరూ పారాణి, మద్దుల పద్మజ, మాటూరు గృహలక్ష్మి, చెన్నగిరి శారద,కోట యశోదాదేవి,మానేపల్లి శైలజ కుమారి లు పర్యవేక్షించారు.

## సంక్రాంతి వేడుకలలో చట్టవిరుద్ధమైన పనులు చేయరాదు

టంగుటూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి పర్వదిన వేడుకలలో మండల ప్రజలు చట్ట విరుద్ధమైన కోడి పందెములు, పేకాట నిర్వహించరాదని ఎస్సై ఖాదర్ భాషా తెలిపారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మూడు రోజులు జరిగే పండుగలలో సాంప్రదాయ క్రీడలు అని మండల ప్రజలు అసంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కోడి పందాలు, కోడి కత్తులు, పేకాట రాయుళ్లు, నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేయనున్నట్టు తెలిపారు. మండలంలో సంక్రాంతి పర్వదినాలు ముగింపు వరకు గట్టి పోలీసునిగా ఉంచడం జరుగుతుందని ఈ విషయం గమనించి ప్రజలు ఎవరు ఎలాంటి అసంఘిక కార్యకారపాలకు పాల్పడకుండా కుటుంబ సభ్యులతో ఆనంద సంతోషముతో సంక్రాంతి పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఎస్సై ఖాదర్ బాషా మండల ప్రజలకు తెలిపారు.

# ఎస్మా చట్టం ఉపసంహరించుకోవాలి

- అంగన్వాడీలకు న్యాయం చేయాలి
- జిల్లా సిఐటియు అధ్యక్షులు కాలం సుబ్బారావు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీలు దాదాపు కోటి మంది కేంద్ర ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్నారని విద్య, వైద్యము, సమాజాభివృద్ధికి పేదరిక నిర్మూలన, పౌష్టికాహారం తదితర సేవలతో కోట్లాదిమంది సామాన్య, దిగువ, మధ్యతరగతి ప్రజానీకానికై సేవలందిస్తున్నారని వారిలో అంగన్వాడీలు రాష్ట్రంలో 257 ప్రాజెక్టుల్లో 5605 సెంటర్లలో లక్ష ఆరువేల మంది పనిచేస్తున్నారని వారికిచ్చే గౌరవేతనం రూ.11,500లు, రూ.7వేలు పూట గడవడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి నాలుగున్నర సంవత్సరాల నుంచి మొరపెట్టుకొని విన్నవించిన లెక్క చేయలేదని ప్రకాశం జిల్లా సిఐటియు అధ్యక్షులు కాలం సుబ్బారా వు అన్నారు. గురువారం వెలిగండ్ల అంగనవాడి ప్రాజెక్టు కార్యాలయము నందు 31వ రోజు సమ్మెలో 24 గంటలు రిలేలో జిల్లా, రాష్ట్ర కేంద్రాల్లో కూర్చున్న వారికి మద్దతుగా ప్రాజెక్టు పరిధిలో రిలేలో కూర్చున్న వారికి పూలదండలు వేచి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీలు వారి సమస్యల మీద 18 డిమాండ్లతో డిసెంబర్ 12 నుంచి నిరవధిక సమ్మెకు దిగవలసి వచ్చిందని, మధ్యలో ప్రభుత్వము చర్చలు అని నాలుగు సార్లు చేశారనీ, చర్చలు సందర్భంగా ప్రధాన డిమాండ్లు వదిలేసి ఆర్థిక భారము లేనివి నాలుగు జీవోలు ఇచ్చారని, వాటిలో అంగనవాడి సహాయకులకు అంగన్వాడీ కార్యకర్తలుగా పదోన్నతి కల్పించడం వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచటం, అంగన్వాడి కార్యకర్తలకు నేలకు ఒకసారి టిఎ, డిఎ, అంగన్వాడి సహాయకులకు మూడు నెలలకు ఒకసారి డిఏలు చేయడానికి, కార్యకర్తలకు ముగింపు ప్రయోజనము రూ.50వేలు, లక్ష, సహాయకులకు రూ.40వేల వరకు పెంచటం జరిగిందని, అంగన్వాడి కేంద్రాల అద్దెలు, పరిపాలన ఖర్చులు, నీరు, విద్యుత్తు చార్జీలు, చీపుర్లు, ఫినాయిల్, మరమ్మత్తుల తదితరుల వస్తువులు అందించకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# అసమర్థపాలనకు చరమగీతం పాడాలి

## - రా కదలిరా విజయవంతంపై ప్రత్యేక కృతజ్ఞతలు - మండల నాయకులను అభినందించిన ఉగ్ర



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైసీపి ప్రభుత్వం ఆరాచకాలు అసమర్ధ పాలనపై ప్రజలు విసుగు చెంది తెలుగుదేశం ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారని టిడిపి అధినేత మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్వర్యంలో నిర్వహించిన రా కదలిరా ఎన్నికల శంఖారావం సభ విజయవంతం నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ రా కదలిరా ఎన్నికల శంఖారావం సభను విజయవంతం చేసిన మండల టిడిపి శ్రేణులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో మోసపూరిత మాటలతో అధికారం చేపట్టి నవరత్నాల పథకాల పేరుతో ప్రజలను నవమోసాలు చేసి అధికారం చేపట్టినప్పటి నుండి విధ్వంసం కక్ష్యసాధింపు ఆరాచాకాలు అవినీతి అక్రమాలు చేస్తూ రాష్ట్రాభివృద్ధిని ప్రజాసమస్యలను పట్టించుకోకుండా ఇసుక, మద్యం, భూఆక్రమణల మాఫియాకు పాల్పడుతూ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చిన వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అదేవిధంగా ఇష్టారాజ్యంగా విద్యుత్,ఆర్టీసి, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై ఆర్థిక పెనుభారం మోపు తున్నారని అదేవిధంగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి సంభందించి వెలుగొండనీరు, రైల్వేలైన్, ట్రిపుల్ ఐటి, నిమ్జ్, ఇంటింటికి తాగునీరు పథకాల పట్ల చంద్రబాబు హామీ ఇవ్వడంపట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి రికార్డుస్థాయిలో భారీమెజారిటీ సాధించి అధికారం చేపట్టి చంద్రబాబు నాయకత్వంలో టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం చేపట్టడం ఖాయమని డాక్టర్ ఉగ్ర అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ ఉగ్ర, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు యన్. సి.మాలకొండయ్య, ఉపసర్పంచ్ పి.నరసయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న ఇంటూరి



కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తుంది. ప్రతి వార్డులో టిడిపికందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ నాగేశ్వరరావుకు ప్రజలు ఘనస్వాగతం పలుకుతున్నారు. టిడిపి నేతలను ఇళ్లలోకి ఆహ్వానించి మద్దతు తెలుపుతు తమ సమస్యలు వివరిస్తూ వైసిపి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సైకోచేష్టలు, చేతగాని పరిపాలన, రాష్ట్రంలో వైసిపి నేతల విచ్చలవిడి దోపిడీలు, దందాలను ప్రజలకు కళ్ళకు కట్టినట్లు నాగేశ్వరరావు తెలిపారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీమేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేసి రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ఆయా కుటుంబాలకు అందించబోయే నగదుమొత్తాన్ని తెలియజేస్తూ షూరిటీ బాండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పట్టణంలోని 27, 28 వ వార్డుల పరిధిలోని యాదవపాలెం, రజకపాలెం ప్రాంతాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, 27వ వార్డు అధ్యక్షుడు పాకల మాల్యాద్రి, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, వార్డు నాయకులు బక్కమంతల మనోజ్, హరీష్, మమత, వెంకటరత్నం, పార్టీ నాయకులు చిలకపాటి మధు, షేక్ రఫీ, షేక్ మున్నా, చుండూరి శ్రీను, షేక్ సలాం, ముచ్చు వేణు, అత్తంటి శివకృష్ణ, గుమ్మా శివ, మచ్చ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడుదాం

## - ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్





పంగులూరు, మేజర్ న్యూస్: రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టిన జగన్ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జొన్నతాలి ఎమ్మెల్యే అతిధి గృహం నందు , జె పంగులూరు మండలం చిన మల్లవరం ,కొరిశపాడు మండలం కొరిశపాడు గ్రామాల బూత్ ఇంచార్జ్ పేజి నేస్తం సభ్యులతో ఎమ్మెల్యే సమీక్షించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ నమోదు కార్యక్రమం ఈనెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని,గ్రామాలలోని తెదేపా శ్రేణులాంతా రోజుకు ఒక వార్డు చొప్పున కలిసి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని,బూత్ కన్వీనర్లు ఓటరు జాబితాను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే నేతలకే భవిష్యత్ లో పెద్దపీట వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈసంధర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత 56 నెలల నుంచీ విధ్వంసకర పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి రాష్ట్రంలో అవినీతిపరులు, అసమర్థులు, నేరస్తుల్ని పెంచి పోషిస్తున్నాడని, వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఎటు చూసినా విధ్వంసాలు, విద్వేషాలు, వైఫల్యాలు తప్ప, భూతద్దంలో వెతికినా కూడా ఎక్కడా ఒక మంచిపని కానీ, విజయం కానీ కనిపించవని, భస్మాసురుడి లా జగన్ రెడ్డి మొత్తం రాష్ట్రాన్నే విధ్వంసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 5వ తేదీ కనిగిరి నియోజకవర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మోగించిన శంఖారావం 'రా..కదలిరా' పేరుతో చేపట్టిన తొలి సభకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బ్రహ్మరథం పట్టారన్నారు.

**జగన్ కు ఇచ్చిన ఒక్క ఛాన్సే చివరి ఛాన్స్:**

ఒక్క చాన్స్ అనే నినాదంతో వచ్చిన సిఎం జగన్ రెడ్డి కు ఇదే చివరి చాన్స్ అని అన్నారు. జగన్ రెడ్డి తన అసమర్థ, స్వార్ధపూరిత విధానాలతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వ నిర్ణయాలతో చేతి వృత్తుల వర్గాలు తీవ్ర ఇబ్బందుల్లోకి వెళ్లిపోయారని చెప్పారు. రాష్ట్రానికి స్వర్ణయుగం టీడీపీ-జనసేన ప్రభుత్వం తోనే సాధ్యంమని ఆంధ్రప్రదేశ్ ఒక నూతన నవోదయం చూసేందుకు టీడీపీ-జనసేన పార్టీలు కలిసి ముందుకు సాగుతున్నాయని, రెండుపార్టీల కలయికను, అవి నిర్వహించే కార్యక్రమాలను ప్రజలు అమితంగా ఆదరిస్తున్నారని అందరం కలిసి కట్టుగా పనిచేసి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాల్సిన భాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందన్నారు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# అంచలంచలుగా ఎదిగిన చాతరాజు చంద్రశేఖర్

## - లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నియామకం

## - నియామక పత్రాన్ని అందుకున్న చంద్రశేఖర్



పొదిలి,మేజర్‌న్యూస్: మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన చాతరాజు చంద్రశేఖర్ లోక్‌సత్తా పార్టీలో అంచలంచలుగా ఎదిగి రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులయ్యారు.ఆ మేరకు హైదరాబాద్‌లో లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకులు జయప్రకాష్‌నారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఆయన ఇప్పటి వరకు లోక్‌సత్తా పార్టీలో ఎన్నో పదవులు పొంది పార్టీ అభివృద్ధికి కృషి చేశారు.ఆయన సేవలను గుర్తించిన జయప్రకాష్ నారాయణ చంద్రశేఖర్‌కు రాష్ట్ర అధ్యక్షపదవి బాధ్యతలు అప్పగించారు.ఈ సంధర్భంగా చాతరాజు చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను ప్రస్థుతం ఇప్పటి వరకు లోక్‌సత్తాపార్టీ జిల్లా అధ్యక్షునిగా కొనసాగానన్నారు. అలాగే గతంలో స్టేట్ స్టీరింగ్ కమిటీ సభ్యులుగా, ప్రకాశం,గుంటూరు, నెల్లూరుజిల్లాల ఇన్‌చార్జిగా పనిచేశానన్నారు.అలాగే 2014



అసెంబ్లీ ఎన్నికల్లో లోక్‌భ శాసన సభ్యునిగా పోటీచేశానన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన తనకు రాష్ట్ర అధ్యక్షులుగా నియమించారన్నారు.తనపై ఉంచిన నమ్మకాన్ని ఎన్నడూ ఒమ్ము చేయనన్నారు.రానున్న రోజుల్లో పార్టీ బలో పేతం చేసేందుకు కష్టపడి పనిచేస్తాన న్నారు.తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షునిగా నియమించిన లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకులు .యప్రకాశ్‌నారాయణకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జంకెని కలిసిన వైపాలెం ఇన్‌చార్జి చంద్రశేఖర్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో గురువారం ఉదయం జిల్లా అధ్యక్షులు జంకె వెంకట రెడ్డిని ఎర్రగొండపాలెం ఇన్చార్జి తాడిపత్రి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు జంకె వెంకట రెడ్డితో ఎర్రగొండపాలెం నియోజకవర్గ పలు అంశాల గురించి చర్చించుకోవడం జరిగినది. మాకు మీ సహాయక సహకారాలు కావాలని కోరగా సానుకూలంగా స్పందించిన జంకె వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ రైల్వే బోర్డు సభ్యులు ముమ్మడి నరసింహారెడ్డి, అగ్ని రామకృష్ణ, మందటి మహేశ్వర్ రెడ్డి, పంబి వెంకట్ రెడ్డి, గౌస్ మొహిద్దిన్, రాచమడుగు బాలకృష్ణ పాల్గొన్నారు.

# తాటిపర్తి చంద్రశేఖర్‌ను కలిసిన పాస్టర్లు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని వైయస్సార్సీపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జీ తాటిపర్తి చంద్రశేఖర్ సెవెన్ వీల్స్ హెూటల్ లాడ్జ్ గురువారం కలిసి శాలువా పూల మాలతో సత్కరించిన దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు, యర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ అయిన చాట్ల గంగయ్య, దోర్నాల మండల పాస్టర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు పూర్ణకంటి జేమ్స్, జనరల్ సెక్రెటరీ సింగా ఏసన్న, దోర్నాల మండల క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు వు రెవ. యలకపాటి ఇశ్రాయేలు, రెవ.సింగా యేసు దానం, తదితర పాస్టర్లు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల గోడు వినిపించదా...?



- జగన్ సర్కార్‌కు పతనం మొదలైయ్యింది
- 31వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె
- సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ రాష్ట్ర నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నెల రోజుల నుండి రోడ్డెక్కి అంగన్‌వాడీలు ఉద్యమం చేస్తుంటే జగన్ సర్కార్‌కు వారి గోడు వినపడటం లేదా...? అని నేతలు మండిపడ్డారు. అంగన్‌వాడీల పట్ల జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని హెచ్చరించారు. 31వ రోజు చేరిన అంగన్‌వాడీల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేతలు మద్దతు తెలియజేశారు. కలెక్టరేట్ వద్ద శిబిరంలో కూర్చొని వారికి సంఘీభావం తెలిపారు. ఏపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె 31వ రోజుకి చేరుకుంది. గురువారం జరిగిన సమ్మెలో యర్రగొండపాలెం ప్రాజెక్టు నుంచి అంగన్‌వాడీలు కూర్చొన్నారు. దీక్షలను ప్రారంభించిన రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ నాయకులు వాసుదేవరావు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీలను పండుగ రోజుల్లో బజారున పడేయడం అన్యాయమని, అందరికీ అన్నం పెట్టి ఆదరించే అంగన్‌వాడీలకు ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు.

**సమ్మెకు కాంగ్రెస్ రాష్ట్ర నేతలు మద్దతు...**

అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ రాష్ట్ర నేతలు మద్దతు తెలియజేశారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, తమిళనాడు పార్లమెంట్ సభ్యులు మాణిక్యం ఠాగూర్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ 18 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో హిట్లర్ పరిపాలన కాకుండా ప్రజా పాలన చేయాలని సూచించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, వారికి తామంతా అండగా ఉంటామని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అంగన్‌వాడీలకు మద్దతు తెలియజేస్తుందన్నారు. సమ్మెలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు కాంపియా, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకర్ రెడ్డి, నగర అధ్యక్షురాలు దాసరి నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటిచారు. సమ్మెలో యూనియన్ జిల్లా నాయకురాలు కెవి సుబ్బమ్మ, ప్రశాంతి, హేమీమా, నిర్మల జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ సర్కార్‌ను గద్దెదించాలి

- అంగన్‌వాడీల పట్ల నిర్లక్ష్య వైఖరి సరికాదు
- రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు హెచ్చరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల న్యాయసమతమైన డిమాండ్లను పరిష్కరించకపోతే జనవరి 16 నుండి ప్రత్యక్ష పోరాటాన్ని ఉధృతం చేస్తామని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. గురువారం స్థానిక సుందరయ్య భవన్లో సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ అనీఫ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు రాష్ట్ర ప్రభుత్వ మొండివైఖరిని నిరసించాయి. తక్షణమే అంగన్వాడీలపై విధించిన ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశాయి. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కామేపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఒంగోలు నగరఅధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్, సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్య క్షులు పాశం వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి, ఆమ్ ఆద్మీపార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్, లోక్సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్‌రఫీ ,ఇండిపెండెంట్ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డిలు మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని ఖండించారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షులు నార్ని వెంకటసుబ్బయ్య, పౌర సమాజం జిల్లా కన్వీనర్ జి.నరసింహారావు, పట్టణ అభివృద్ధి కమిటీ అధ్య క్షులు మారెళ్ళ సుబ్బారావు, ఆల్ రిటైర్డ్ పర్సన్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాంబాబు మాట్లాడుతూ అంగన్వాడీల ఉద్యమానికి వివిధ తరగతుల ప్రజానీకం మద్దతు ఎల్లవేళలా ఉంటుందని ప్రకటించారు. సిపిఐ ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అంగన్వాడీలపై నిర్బంధం ప్రయోగించడాన్ని ప్రజాతంత్ర వాదులందరూ ఖండించాలని కోరారు. పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పద్మ, ఏఐఎఫ్ టుయు జిల్లా కన్వీనర్ ఎమ్మెస్ సాయి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్య క్షులు ఎన్. వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి. రఘురాం, ఐద్వా జిల్లా కార్యదర్శి కే.రమాదేవి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లాకు అధ్యక్షులు జి. విజయ్, ఆవాజ్ ఒంగోలు నగర అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, న్యాయవాదుల సంఘం నాయకులు ఏ. రాఘవులు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తంబి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## 19న అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలి రావాలి

ప్రకాశం భవన్‌లో ఫోటో ఎగ్జిబిషన్‌ను సందర్శించిన మేయర్ గంగాడ సుజాత



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈ నెల 19వ తేదీన విజయవాడలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ సందర్భంగా డి.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ జీవిత చరిత్రను తెలియజేసేలా ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను గురువారం ఆమె సందర్శించారు. సామాజిక న్యాయం, మహిళాభ్యుదయం కోసం ఎంతో కృషి చేసిన అంబేద్కర్ ప్రజలందరి మనిషి అని ఆమె తెలిపారు. ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ, భావితరాలకు ఆయన ప్రజ్ఞాపాఠవాలను తెలియజేసేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన విగ్రహాన్ని పండుగ వాతావరణంలో ముఖ్యమంత్రి ఆవిష్కరించబోతున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ తరలి రావాలని ఆమె కోరారు. ఈ ఫోటో ఎగ్జిబిషన్ను వీక్షించిన వారిలో మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మాధవి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయ్ కుమార్, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, మెప్మా పి.డి. రవికుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

## నేడు మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 10 గంటలకు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 11గంటలకు నుండి స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం 7 గంటలకు ఒంగోలు పట్టణం చెరువుకొమ్ముపాలెం గ్రామంలో శ్రీసరస్వతి ప్రాంగణంలో జరుగు శ్రీ సరస్వతి విద్యా సంస్థల 33వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. 8గంటలకు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.

13వ తేదీన ఉదయం మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 11 గంటలకు రావినూతల గ్రామంలో ప్రముఖ సినీ యాక్టర్ రఘుబాబు గృహంలో జరుగు శుభ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

# సైకో పోవాలి...సైకిల్ రావాలి...

'రా కదలి రా' బహిరంగ సభలు విజయవంతంపై నేతలు హర్షం



ఒంగోలు, మేజర్‌న్యూస్: సైకో పోవాలి, సైకిల్ రావాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారని, అందు చేతనే టిడిపి చేపడుతున్న 'రా కదలిరా'' బహిరంగ సభలు విజయవంతం అవుతున్నాయని టిడిపి నేతలు అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైసిపి నాయకులు చేస్తున్న అక్రామాలు అన్యాయాలతో ప్రజలు విసిగిపోయారు. తెదెపా హయాంలో జరిగిన అభివృద్దే తప్ప ఈ ప్రభుత్వంలో ఎక్కడా అభివృద్ధిలేదు. రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళిపోయింది. ఏపీ ప్రజలకు వైఎస్సార్సీపీ చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను ఎత్తిచూపేందుకు చంద్రబాబు నాయుడు రా..కదలిరా... ప్రచారకార్యక్రమాన్ని ప్రారంభించారు. రా.. కదలిరా బహిరంగ సభల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లను, సమస్యలను ఎత్తిచూపుతు జగన్ రెడ్డి ప్రభుత్వ అవినీతి, అన్యాయాలపై ప్రశ్నల వర్షం కురిపిస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని అన్నారు. రా కదలిరా సభలకు వచ్చే జనసంద్రాన్ని చూసి తాడేపల్లి పిల్లిలో వణుకుడు మొదలైందన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విజయ ఢంఖా మోగించడం ఖామన్నారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి గవదకట్ల హరికృష్ణ, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి పాలూరి వెంకటేశ్వర రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి కేశన శేషమ్మ, ఒంగోలు పార్లమెంట్ మీడియా కో-ఆర్డినేటర్ బెజవాడ మురళీకృష్ణ, ఇతర తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే టిఎన్‌టియుసి ధ్యేయం

– చంద్రన్న కార్మిక చైతన్య బస్సుయాత్ర గోడ పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: కార్మికుల సంక్షేమమే టిఎన్‌టియుసి ధ్యేయం టిఎన్‌టియుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. అంబూరు సింధూజ అన్నారు. టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామ రాజు సారథ్యంలో సాగుతున్న చంద్రన్న కార్మికచైతన్య బస్సుయాత్ర గోడ పోస్టర్‌ను వతేదీన ఒంగోలు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ దామచర్ల జనార్ధన్ సూచనల మేరకు టిఎన్‌టియుసి పార్లమెంట్ అధ్యక్ష కార్యదర్శులు, కొక్కెరనాగరాజు, ఈదురు మల్లయ్యల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి జోన్4 ఇంచార్జ్ డా' అంబూరు సింధూజ సమక్షంలో పార్లమెంట్ కమిటీ విస్తృతస్థాయి సమా వేశం జరిగింది. అనంతరం గోడపత్రిక ఆవిష్కరణ కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్మికులందరినీ ఏకతాటిపై నడిపించి వైసిపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టి వారిలో చైతన్యం తీసుకురావడానికి తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘమైన తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రఅధ్యక్షుడు గొట్టుముక్కల రఘు రామరాజు సారథ్యంలో చంద్రన్న కార్మికచైతన్య బస్సుయాత్ర జరుగుతుందని ఆ సందర్భంగా ఒంగోలు నియోజకవర్గ పార్టీఆఫీసు నందు పోస్టర్ ఆవిష్కరణ జరిగిందని, ఈ నెల మూడో వారంలో ఒంగోలు పార్లమెంట్‌లోనికి బస్సుయాత్ర ప్రవేశిస్తుందని 2024లో జరుగబోవు ఎన్నికలలో తెలుగు దేశంపార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని కార్మికులందరి సమస్యల పరిష్కారం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం తొలగించిన కార్మిక పథకాలన్నిటిని పునరుద్ధరించి వాటి ఫలాలను రాష్ట్రంలోని ప్రతి ఒక్క కార్మికుడికి అందేవిధంగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జునరావు, టిఎన్టియుసి ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు షేక్ షబ్బీర్, ఎర్రగొండపాలెం అసెంబ్లీ అధ్యక్షులు ఖాసింవల్లి, ఒంగోలు నియోజకవర్గ ఉపాధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసులు, షేక్ బడే సాహెబ్, ప్రధాన కార్యదర్శి రాంబాబు, కార్యనిర్వ కార్యదర్శి బిరుదు రాజు వెంకటసుబ్బయ్య, నాయకులు రమేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తుల నడ్డి విరుస్తున్న వైసీపీ ప్రభుత్వం: ఎమ్మెల్యే స్వామి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత వ్యాపారస్తులకు అధికంగా పనుల భారం వేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని కొండెపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. గురువారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వ్యాపారస్తులపై పన్నుల భారమే కాక విద్యుత్ చార్జీలను పెంచి ట్రూఅప్ చార్జీలను పెంచి వ్యాపారస్తుల వ్యాపారాన్నిభారంగా మార్చారన్నారు. నిత్యవసర ధరలను ప్రజలకు అందుబాటులో లేని విధంగా పెంచి బతుకు భారంగా మార్చారన్నారు. ఉద్యోగస్తులకు సకాలంలో వేతనాలు అందించకుండా వారిని ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా పిఆర్సి లను సకాలంలో ప్రభుత్వం పెంచకుండా ఇబ్బందులకు గురి చేశారన్నారు. బీసీలకు బీసీ కార్పొరేషన్ ద్వారా అందించవలసిన రుణాలను నిలుపుదల చేయడమే కాకుండా బీసీలకు రాజకీయ రిజర్వేషన్ తగ్గించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. బీసీలకు తెలుగు దేశం పార్టీ కల్పిస్తుందని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చిన వెంటనే ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయల అందించి తోడ్పడుతుందనిఆయన తెలిపారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణవసతిని కల్పిస్తుందన్నారు. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా అందిస్తామన్నారు. సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారి వెంబటి ప్రతి షాప్ కు తిరిగి ప్రభుత్వం ద్వారా వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రచారానికి వెళ్లిన్న శాసనసభ్యులకి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఎవరికి వారు స్వచ్ఛందంగా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనపు రెడ్డి సుబ్బారావు, నాయకులు సన్నె బోయిన మాలకొండయ్య, మించల బ్రహ్మయ్య, సుదర్శ చంటి, సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలభైరవ దేవస్థానం ఆలయంలో విశేష పూజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కె.బిట్రగుంట జాతీయరహదారి సమీపంలో వేంచేసి ఉన్న కాలభైరవ దేవస్థానం స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు బి.అంజనేయులు ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వహించారు. ఈ పూజలకు వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఈదులపల్లి శీను, అతని సతీమణి సునీత ఆదరణలో అన్నదాన కార్యక్రమం చేపట్టినట్టు నిర్వాహకులు తెలిపారు.

## చికిత్స పొందుతున్న తెలుగుదేశం కార్యకర్తకు పరామర్శ



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం కోనేటిపురం శివారు పడమటి పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బొర్రా ప్రసాద్, కుమారుడు అనారోగ్యం తో బాధపడుతూ గుంటూరులోని ప్రైవేట్ వైద్యశాల లో చికిత్స తీసుకుంటున్నారు. గురువారం రాష్ట్ర మాజీ మంత్రి నక్కా ఆనందబాబు వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి, వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఆనంద బాబు వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత స్వాతంత్ర్య సమర యోధుడు, వడ్డెర ఆశా జ్యోతి, వడ్డెర జాతి ముద్దు బిడ్డ వడ్డే ఓబన్న 217వ జయంతి ఉత్సవాలను నగరంలోని విజయనగర కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వడ్డెర సంఘ నాయకురాలు కుంచాల కోటేశ్వరమ్మ మాట్లాడుతూ వడ్డే ఓబన్న ధైర్య సాహసాలను వారు దేశం కోసం చేసిన ప్రాణ త్యాగాన్ని వివరించారు. జిల్లా కన్వీనర్ తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ సంచార జాతులుగా జీవిస్తూ వడ్డెర కులాన్ని గుర్తించ రాష్ట్ర ప్రభుత్వాన్ని వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. సూపర్ బజార్ డైరెక్టర్ వల్లెపు మురళీ మాట్లాడుతూ బిసి కులగుణనను త్వరగా పూర్తి చేయాలన్నారు. బెల్లంకొండ అశోక్ మాట్లాడుతూ తెలంగాణాలో వడ్డెర ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని జీఓ ఇచ్చి యున్నారు. అదే ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో కూడా జీవో ఇవ్వవల్సిందిగా ప్రభుత్వానికి వినతి పత్రం ఇచ్చారన్నారు. ఓబన్న జయంతిని తప్పని సరిగా రాష్ట్ర పండుగలా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంజి నాగలక్ష్మి, తన్నీరు రమణయ్య, తమ్మిశెట్టి కిషోర్, విజయనగర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను కలిసిన అరుణ్ దీప్



మార్కాపురం, మేజర్‌న్యూస్: దళిత సంక్షేమ సంఘం, అంబేద్కర్ పరినిర్వాణ భూమి సమ్మాన్ కార్యక్రమ కమిటి రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ దీప్ చింతల ప్రకాశం జిల్లా మార్కాపురం సబ్ కలెక్టర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రాహుల్ మీనా ఆయన కార్యాలయంలో వ్యక్తిగతంగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. అరుణ్ దీప్‌తో పాటు సబ్ కలెక్టర్‌ని కలిసిన వారిలో కొఠారి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## అప్రమత్తతే మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట



కనిగిరి, మేజర్‌న్యూస్: జాతీయ మానవ అక్రమ రవాణా దినోత్సవంను పురస్కరించుకొని గురువారం కనిగిరి పట్టణంలోని ఇందిరా కాలనీ సెంటర్ నందు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ ప్రకాశం జిల్లా ఎస్‌బిసిసి సెల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్, ఆయుధాల అక్రమ రవాణా తరువాత ప్రపంచంలో మూడో అతిపెద్ద వ్యవస్థీకృత నేరంగా మానవ అక్రమ రవాణా అవతరించిందని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. 46శాతం మహిళలు, 19 శాతం అమ్మాయిలు అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. ఇందుకు ఆర్థిక ఇబ్బందులు, నిరక్షరాస్యతే ప్రధాన కారణమన్నారు. సినిమాల ఆశ, అధిక జీతాలకు ఎందరో బాలలు, మహిళలు ఆకర్షణకు లోనై అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. ఇంటర్నెట్ వాడకం వల్ల అపారమైన ప్రయోజనాలు ఉన్నట్టే ప్రమాదం కూడా పొంచి ఉందని అన్నారు. అందుకే సోషల్ మీడియా వాడకంలో తల్లిదండ్రులు ఎప్పుడూ తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని స్కూలు కాలేజీలు ఇంటర్నెట్ వాడకం ద్వారా జరిగే నష్టాలు మానవ అక్రమ రవాణాకు జరుగుతున్న ప్రయత్నాలు గురించి అవగాహన కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలలు అక్రమ రవాణాకు గురైతే చైల్డ్‌లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు, మహిళలు అక్రమ రవాణాకు గురైతే 100 టోల్ ఫ్రీ నెంబర్ పోలీస్ వారికి తెలియజేయాలని పారా లీగల్ వాలంటీర్, ఎస్‌బిసిసి జిల్లా సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో వెలిగండ్ల మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెలిగండ్ల గ్రామ సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, రిటైర్డ్ టీచర్ బసిరెడ్డి పిచ్చిరెడ్డి ఉపాధ్యాయులు చక్కా బాలకృష్ణ,పారా లీగల్ వాలంటీర్, జివిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, గొరిగె లక్ష్మీనారాయణ గ్రాండ్ సంస్థ వాలంటీర్ నాగమణి, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



అమృతలూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించేందుకు ప్రారంభించిన వికసిత్ భారత యాత్ర కార్యక్రమాన్ని గురువారం మండలంలోని అమృతలూరు లో ఏర్పాటు చేశారు.గ్రామ సర్పంచ్ దేవరకొండ రాము అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను వీడియోల ద్వారా తెలియపరిచారు.విశిష్ట అతిథి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు స్వరూప రాణి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల గురించి వివరించారు. సర్పంచ్ రాము మాట్లాడుతూ వివిధ శాఖలకు చెందిన కేంద్ర ప్రభుత్వ పథకాలను సచివాలయాల ఉద్యోగులు ప్రజలకు చేరువ చేసేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తుందన్నారు. అనంతరం పాంచాళవరం రోడ్డు నందు గల రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రావల్ల నరేంద్ర కుమార్,వైస్ ఎంపీపీ దేవరకొండ సత్యవతి,కూచిపూడి శ్రీనివాసరావు,దేవరకొండ శ్రీను,బర్మా ప్రవీణ్,కొల్లపూడి అశోక్ బాబు, కొండమూడి భాస్కర్, కట్టుపల్లి తులసి రామ్,గర్నెపూడి అజయ్, గర్నెపూడి వెంకటేశ్వరరావు, కట్టుపల్లి సాయిరాం, కట్టుపల్లి నాగరాజు, పాల్గొన్నారు.

## వికసిత భారత్ సంకల్పయాత్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అన్నిశాఖల అధికారులతో కలిసి ప్రజలకు వివరించడానికి చేపట్టిన వికసిత భారత్ సంకల్పయాత్ర గురువారం మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి, అరివేముల పంచాయితీలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను డిజిటల్ మొబైల్ వ్యాన్ ద్వారా ప్రదర్శించారు. అనంతరం పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద ఉచితంగా గ్యాస్ పంపిణీ, అయుష్మాన్ భారత్, జన్ ధన్ యోజన, పోషకయోజన, ఇతర కేంద్రప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించి డిజిటల్ వ్యాన్ ద్వారా రైతులకు డ్రోన్ పరికరం, ఇతర పథకాలను క్షేత్రస్థాయిలో ప్రదర్శించి కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల క్యాలెండర్ ఆవిష్కరించి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద మంజూరు అయిన గ్యాస్ పొయ్యిలు, సిలిండర్లు అధికారులు, ప్రజాప్రతినిధులు భారత్ గ్యాస్ ప్రతినిధులు ఆయా పంచాయితీలలో పలువురు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ రామచంద్ర రావు, సర్పంచులు అంబాల లక్ష్మీదేవి, యస్.రాధారుక్మిణమ్మ, రెడ్డిగారికొత్తపల్లి ఉపసర్పంచ్ దుద్దుకూరి శ్రీనివాసులు, భారత్ గ్యాస్ ప్రతినిధులు హరి, శ్రీను, స్థానిక నాయకులు, సచివాలయాల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కోడి పందాలు, పేకాట రాయుళ్లపై పోలీసుల ఉక్కుపాదం: ఎస్ఐ వేముల సుధాకర్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలో కొందరు ఆకతాయిలు కోడిపందాలు, పేకాటలు, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై ఉక్కు పాదం మోపక తప్పదని తర్లుపాడు మండల ఎస్సై వేముల సుధాకర్ పాత్రికేయులతో అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాలలో ప్రజలు సాంప్రదాయబద్ధమైన ముగ్గుల పోటీలు, పాటల పోటీ లాంటి క్రీడలు నిర్వహించుకొని వాటి ద్వారా గ్రామ ప్రజలు వినోదాన్ని, సంతోషాన్ని పంచుకోవాలన్నారు. అలా కాకుండా సంక్రాంతి పండుగను అడ్డుపెట్టుకొని అసాంఘిక కార్యకలాపాలైన కోడి పందాలు, పేకాట క్లబ్‌లు, జూదం, మద్యం సేవించి ఇతరుల స్వేచ్ఛకు ఇబ్బందులు కలిగించడం లాంటి కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. కోడి కత్తులు తయారు దారులపై, పేకాట నిర్వాహకులపై బైండోవర్ కేసులు ముందస్తు జాగ్రత్తగా చర్యగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. పండుగ సందర్భంగా ఇండ్లకు వచ్చిన బంధుమిత్రులతో కుటుంబమంతా సుఖ, సంతోషాలతో ప్రతి ఒక్కరూ మెలగాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ ముగిసేంత వరకు మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన పోలీసుల బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి కుటుంబ సభ్యులందరూ సంక్రాంతి పర్వదినాన్ని కనుల పండుగగా చేసుకొని ఆనందాన్ని పంచుకోవాలని హితవు పలికారు.

## టిడిపి మండల కమిటీ సమావేశం



అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగులవరం గ్రామంలో నిర్వహించిన టిడిపి మండల కమిటీ సమావేశంలో అశోక్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేనల విజయాన్ని ఎవరు ఆపలేరని అన్నారు. అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి తన నిరంకుశ పాలనతో రాష్ట్రంలో నియంత పాలన చేస్తున్నాడని, అధికారంలోకి వచ్చిన నాటి నుండి దోచుకోవటమే పనిగా పెట్టుకున్నాడని, వైసీపీ అవినీతి దుర్మార్గపు పాలనను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అన్నీ వర్గాల ప్రజల మద్దతుతో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేనల విజయం తధ్యమని, అందుకు ప్రతీ ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, ప్రధాన కార్యదర్శి కొణతం రంగారెడ్డి మరియు క్లస్టర్, యూనిట్, ఇంచార్జ్‌లు, మండల టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీమాన్ కమిటీ సమావేశంలో బిజెపి నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పార్టీ ఆదేశాల మేరకు కనిగిరి పట్టణంలో జరిగే శ్రీమాన్ కమిటీ సమావేశానికి గిద్దలూరు నియోజకవర్గ బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి యన్ శ్రీనివాస రెడ్డి, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ మొదలైన వారు పాల్గొన్నారు.

## మిరప పంటలు పరిశీలన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వెళ్ళుపల్లి గ్రామంలోని మిరప పంటను గురువారం ఉద్యాన శాఖ అధికారి విష్ణ ప్రియ పరిశీలించారు. తామర పురుగుల, వైరస్ తెగుళ్లు ఎక్కువగా ఆశించినట్లు ఆమె తెలియజేశారు. తామర పురుగులు ఆకుల అడుగున ఉండి రసం పీల్చడం వలన ఆకుల పైకి ముడుచుకుపోతాయి, తెల్ల దోమల వలన వైరస్ వ్యాప్తి చెందుతుంది అని తెలియజేశారు. వాటి నివారణకు పొలంలో ఎకరానికి 20 చొప్పున పసుపు మరియు బులుగు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వేప నూనెను 5 ఎంయల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవడం వలనపురుగులను గుడ్లదశలోనేనివారించవచ్చనితెలియజేశారు అదేవిధంగా ఎసిఫేట్ 1.5 జియం, స్పైనో సైడ్ 25 ఎంయల్‌ను పిచికారి చేసుకోవాలని సూచించారు. మిరపలో వచ్చే బూడిద తెగులును నివారించడానికి నీటిలో కరిగే గంధకం ఒక లీటర్ నీటికి మూడు గ్రాములు చొప్పున పిచికారి చేయాలి. 19:19:19ను లీటర్‌కు 5 గ్రాముల చొప్పున మొక్కకు పిచ్చికారి చేయాలని సూచించారు. సూక్ష్మ పోషకాలను అందించడం కోసం ఫార్ములా 6 లీటర్‌కు ఐదు గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికే సిబ్బంది మహమ్మద్ నూర్, రైతులు పాల్గొన్నారు.

## ఒంగోలు తరలి వెళ్లిన గిద్దలూరు కాంగ్రెస్ నేతలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఏపీ ఇన్చార్జి మాణిక్య ఠాగూర్ పీసీసీ అధ్యక్షులు రుద్రరాజు ఒంగోలు పర్యటన సందర్భంగా గిద్దలూరు నుండి నేతలు తరలి వెళ్లారు. గురువారం ఒంగోలులో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అద్దంకి



బస్టాండ్‌లో బహిరంగ సభకు గిద్దలూరు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రకాశం జిల్లా జిల్లా సెక్రెటరీ పోతంశెట్టి తిరుపాలయ షేక్ జనాలు, శెట్టి నాగరాజు, గిద్దలూరు మండలం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ జానకి రంగనాయకులు, కంభం మండలం కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్, జిల్లా సెక్రెటరీ పెనగనూరి వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ నాగేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు ఒంగోలు బయలుదేరారు.

## ఉద్యాన పంటల సస్యరక్షణ పై సూచనలు



అద్దంకి, మేజర్ న్యూస్ : ఉద్యాన పంటల సస్యరక్షణ పై సాగుదారులకు దర్శి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ ఎం శివ పలు సూచనలు చేశారు. ఆయన కొరిసపాడు మండలం గుడిపాడు, రావినూతల గ్రామాలలో సాగుచేసిన ఉద్యాన పంటలను ఆయన సందర్శించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యాన పంటలైన యాపిల్ బేరి లో కాయ కుళ్ళు తెగుళ్ల ను గుర్తించారు. దీని నివారణకు టేబుకొనజోల్ 1.5 గ్రాములు లేదా మాన్కొసబ్ 1.5 గ్రాములు వారానికి ఒకసారి చొప్పున రెండుసార్లు పిచికారి చేయడం ద్వారా ఈ తెగుళ్లను నివారించవచ్చున్నారు. మిరప పంటలను పరిశీలించి ఆ పంటలో బొబ్బరి తెగులు మరియు పక్షి కన్ను తెగులు గుర్తించి నివారణకు తగు సూచనలు చేశారు. పసుపు నీలిరంగు జిగురు అట్టలను ఎకరాకు 20 నుంచి 30 ఏర్పాటు చేసుకోవాలని వాటితో పాటు వేప సంబంధిత కషాయాలు లీటర్ నీటికి చొప్పున పిచికారి చేయడం ద్వారా మిరపలో రసం పీల్చే పురుగులైన తామర, తెల్ల దోమ నల్లిని సమర్థవంతంగా నివారించుకోవచ్చని ఆయన సూచించారు. రిసోర్స్ సెంటర్ రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన రావినూతల రైతు భరోసా కేంద్రం నందు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండల స్థాయిలో ఉద్యాన పంటల సాగు చేస్తున్న రైతులు ఆధునిక పద్ధతుల ద్వారా పంట రక్షణ కొరకు జాగ్రత్త వహించి దిగుబడులు పెంచాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి కృషి విజ్ఞాన కేంద్రం విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎం ఉష, డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్స్ పులిపాటి వీరయ్య, గోపనబోయిన వెంకట్రావు, కొరిసపాడు, రావినూతల గ్రామాల రైతు భరోసా కేంద్రాల గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్ కే జాను, మేరీ, రాణి, మౌనిక, ఆయా గ్రామాలలోని ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులు పాల్గొన్నారు.

## కోడిపందేలు, పేకాట ఆడితే కఠినచర్యలు

### - ఎస్సై కే. కే. తిరుపతిరావు




పంగులూరు, మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా సాంప్రదాయ క్రీడలు అనే పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని జే. పంగులూరు ఎస్సై కేకే తిరుపతిరావు మండల ప్రజలను హెచ్చరించారు.కోడిపందాలు,పేకాట నిర్వహుకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జూదం అనే వ్యసనం ప్రజల యొక్క జీవితాలను నాశనం చేస్తుంది అని, అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించమని అన్నారు.కోడి పందాలు, కోడి కత్తులు తయారీదారులు పేకాట,నిర్వహకుల పై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో పండుగ ముగింపు వరకు గట్టి నిఘా ఉంచడం జరుగుతుందని మండల ప్రజలు ఎవ్వరూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పకుండా సంతోషంగా మీ కుటుంబాలతో పండుగ జరుపుకోవాలని ఎస్సై కేకే తిరుపతిరావు తెలిపారు.

## కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా విజయలక్ష్మి



చీరాల, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా తేళ్ల విజయలక్ష్మి నియమితులయ్యారని నియోజకవర్గ ఇంచార్జి దేవరపల్లి రంగారావు అన్నారు. స్థానిక అతిథి గృహంలో గురువారం దేవరపల్లి రంగారావు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యూనిగ్రేస్ అధ్యక్షతన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన వివరాలను వెల్లడించారు. ముందుగా దేవరపల్లి రంగారావు విజయలక్ష్మికి నియామక పత్రాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవరపల్లి రంగారావు మాట్లాడుతూ దేశం సుబిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నా. కులాల, మతాల పేరిట దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీయే అని దేవరపల్లి రంగారావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి విజయ్, బుజ్జిరాజు, మేరుగా రమేష్‌భాబు, జెవీ ఎస్లి కుమార్, పి రమేష్, దేవరపల్లి అరవింద్, రహమత్ అలీ, షేక్ మస్తాన్‌వలి, ధనలక్ష్మి, దేవ కృష్ణ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరనున్న ఉన్నం భాస్కర్‌రావు



కందుకూరు, మేజర్‌న్యూస్: వ్యాపారవేత్త, బిఆర్‌ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మెన్ ఉన్నం భాస్కర్‌రావు బిజెపిలో చేరనున్నారు. ఇప్పటికే ఆయన చేరికకు బిజెపి అధిష్టానం నుంచి గ్రీన్‌సిగ్నల్ లభించింది.ఇటీవల వరకు కందుకూరు బిజెపి ఇన్‌చార్జ్‌గా ఉన్న ఉన్నం నళినీదేవి తెలుగుదేశం పార్టీలో చేరడంతో కందుకూరు స్థానం ఖాళీగా ఉంది. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో కందుకూరు నియోజకవర్గం స్థానాన్ని బిజెపి అధిష్టానం భర్తీ చేయాలని భావిస్తున్న సమయంలో ఆర్‌ఎస్‌ఎస్‌లో పనిచేసిన అనుభవం ఉన్న ఉన్నం భాస్కర్‌రావు పేరు వినిపిస్తుంది. ఈ మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి సమక్షంలో త్వరలో ఆయన బిజెపిలో చేరనున్నారు. కందుకూరు నియోజకవర్గంలోని ప్రజలకు సుపరిచుతులగా ఉన్న ఉన్నం భాస్కర్‌రావు బిజెపిలో చేరడం ఆపార్టీకి కలిసి వచ్చే అంశంగా ఉంది.

## వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తాలూకా లోని వడ్డెర సంఘం వారు ఆధ్వర్యంలో గురువారం గిద్దలూరు తహసీల్దార్ ఆఫీస్ ఆవరణంలో కండల వీరుడు ధైర్య సాహసవంతుడు అయిన వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి కడప వంశీధర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వెన్నుదన్నుగా ఉండి ఖడ్గము చేత భూని ముందు నడిచిన స్వాతంత్ర్యం కోసం పోరాడిన వ్యక్తి ఒడ్డే ఓబన్న ఆయన జయంతిని ఇంత ఘనంగా జరుపుకోవడం నాకు చాలా ఆనం దకరం ప్రతి ఒక్క వడ్డెర సైనికుడు గర్వపడే రోజు అన్నారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులు గిద్దలూరు మండల ఎమ్మార్వో సీతారాం ప్రజా ప్రతినిధులు వడ్డెర సంఘం వారు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభం

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని 1వ సచివాలయం పరిధిలో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాస్‌లు గురువారం ప్రారంభించారు.



అనంతరం క్రీడాకారులను పరిచయ కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఈ క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగ పడతాయని చెప్పారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి ఆటలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపి నాయకులు దాసరి మురళి, సచివాలయం సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మె



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న సమ్మె 31వ రోజు గిద్దలూరు ప్రాజెక్టు పరిధిలో కొనసాగింది. స్థానిక గిద్దలూరు తాసిల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న సచివాలయం దగ్గర అంగన్వాడీల నిరవధిక ధర్నా కొనసాగుతుంది. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకురాలు డి స్వర్ణ ఏమన్నా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు 31 రోజుల నుండి సమ్మె చేస్తుంటే కళ్ళు ఉండి మాట్లాడలేని ప్రభుత్వం చెవులు ఉండి మా గోడు వినలే వినలేని ప్రభుత్వం నోరు ఉండి మాతో మాట్లాడలేని ప్రభుత్వం అని అన్నారు. ఎన్ని రోజులైనా సరే సమ్మె కొనసాగుతుందని సంకురాత్రి పండగ రోజు కూడా ఇక్కడే జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు విజయలక్ష్మి, లక్ష్మీదేవి, వరలక్ష్మి, రహమద్ బి, సిఐటియు నాయకులు టీ.ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు నియంత్రణపై ప్రత్యేక డ్రైవ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో గురువారం ఆధ్వర్యంలో ఒంగోలులోని మంగమూరు రోడ్డు నందు లా



ఎన్‌ఫోర్స్ మెంట్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర పొగాకు నియంత్రలు లీగల్ అడ్వయిజర్ పి.శివ శంకర్ పాల్గొన్నారు. పాన్ షాపులు సందర్శించి వారికి ధూమపానంపై పలు సూచనలు చేశారు. జీబాయ పొగాకు నియంత్రనే చట్టం కఠినంగా అమలట చేయాలని, బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేసినా, మైనర్ బాలలకు పాకు ఉత్పత్తులు అమ్మినచో వారికి జరిమాన విధించాలని పోలీసువారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిడి పిఓ డాక్టర్ భగీరధి, డిసియం రాజేశ్వరి, యంఇఓ, డ్రగ్ కంట్రోల్, ట్రాన్స్ పోర్ట్ డిపార్టుమెంటు, అగ్రికల్చర్ డిపార్టైమెంట్, పోలీసు డిపార్టుమెంట్ మొదలగు అధికారులు, ఎన్‌జిఓలు, సోషల్ వర్కర్ పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఉప రవాణా కమీషనర్ కార్యాలయం ఒంగోలు నందు జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం, ఒంగోలు వారిచే రహదారి భద్రతా మీద అవగాహనా సదస్సు జరిగినది. ఈ కార్యక్రమంలో క్విస్, పేస్ కాలేజి విద్యార్థిని విద్యార్థులు, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ ఆర్గనైజషన్స్ విద్యార్థులకు రహదారి భద్రత మీద అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమీషనర్ ఆర్.సుశీల, స్టెప్ సిఇఓ డిప్యూటీ కలెక్టర్ ఒంగోలు వారు రవాణా శాఖ అధికారులు పాల్గొని వాహనాలు నడుపునప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, రహదారి భద్రత మీద అవగాహన కలిగించారు.

## బాలికను సురక్షితంగా బంధువులకు అప్పగింత

చీరాల రూరల్, మేజర్ న్యూస్: రైలులో తప్పిపోయి ఏడుస్తూ తిరుగుతున్న బాలికను ఒకటో పట్టణ సీఐ పి శేషగిరిరావు బంధువులకు సురక్షితంగా అప్పగించారు. ఈ ఘటన గురువారం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో జరిగింది.



పోలీసులు తెలిపిన వివరాల మేరకు బెంగుళూరులో నివాసముంటున్న నేపాల్‌కు చెందిన 12 సంవత్సరాల ప్రియా కుమారి అనే బాలిక విజయవాడలో ఉంటున్న తమ బంధువుల వద్దకు తన అత్తతో కలిసి వెళుతుంది. ఈ క్రమంలో రైలులో తప్పి పోయి చీరాలలో దిగి స్థానిక చర్చి రోడ్డులో ఏడుస్తూ సంచరిస్తుండగా ఓ ఫర్నీచర్ దుకాణ యజమాని ఏడుస్తున్న బాలినకు గుర్తించారు. అనంతరం బాలికను ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌కు అప్పగించారు. బాలిక వద్ద నుంచి సీఐ శేషగిరిరావు సమాచారం సేకరించి, బాలికల బంధువులతో చరవాణిలో మాట్లాడించి, బాలిక కుటుంబ సభ్యులను పిలిపించి, సురక్షితంగా అప్పగించారు. ఈ మేరకు బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అంగనవాడి వర్కర్స్‌కు ప్రజల మద్దతు కావాలి: బడుగు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలో అంగన్వాడీల పోరాటానికి మద్దతుగా ప్రజలు అండగా నిలబడాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్ర ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని ప్రజలకు ముద్దులు పెట్టి గెలిచిన జగన్మోహన్ రెడ్డి మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరిచారని, కనీస వేతనం ఇవ్వాలని నెల రోజుల నుంచి పోరాడుతున్న అంగనవాడి వర్కర్లు అండ్ హెల్పర్లను తమ సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నాడని, గతంలో చంద్రబాబు నాయుడు అంగనవాడీలను గుర్రాలతో తొక్కించి పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండవలసిన పరిస్థితి వచ్చిందని జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని లేకపోతే

## కన్నుల పండువగా నిర్వహించనున్న తెప్పోత్సవం

అద్దంకి, మేజర్ న్యూస్: సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా ఈనెల 16వ తేదీన సింగరకొండ భవనాసి చెరువులో నిర్వహించనున్న తిప్పోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం సహాయ కమిషనర్ టి సుభద్ర తెలిపారు. ఆమె చాంబర్లో ఆలయ సిబ్బంది, అర్చకులు, మండపం ఏర్పాటుదారులతో గురువారం



ఉదయం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ ఏడాది భవనాసి చెరువులో భారీగా నీళ్లు ఉన్న కారణంగా తెప్పోత్సవానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. రెండు పడవలు, నాలుగు ఇంజన్ల ఏర్పాటు, పూలతో మండపాన్ని అందంగా అలంకరించే విషయాలను మాట్లాడారు. ఊరేగింపు సమయంలో స్వామివార్లు చెరువు బయట ఉన్న భక్తులందరికీ కనిపించేలా ఏర్పాట్లు జరుగుతాయని, ఊరేగింపు సమయంలో స్వామి వారితో పాటు రెండు దేవాలయాల ఈవోలు, అర్చకులు, భజంత్రీలు, గజ ఈతగాళ్లను మాత్రమే అనుమతిస్తామని వెల్లడించారు.

## రోటరీ డిస్ట్రిక్ గవర్నర్‌చే వాలీబాల్ పోటీలు ప్రారంభం

చీరాల, మేజర్ న్యూస్: రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ బూసిరెడ్డి చేతుల మీదుగా వాలీబాల్ పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ క్రీఢా ప్రాంగణం లో గురువారం రోటరీ డిస్ట్రిక్ గవర్నర బూసిరెడ్డి రిబ్బన్ కట్ చేసి, క్రీఢాకారులను పరిచయం చేసుకుని పోటీలను



ప్రారంభించారు. ఈ సందర్భంగా రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ బూసిరెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీల్లో మొదటి స్థానంలో గెలుపొందిన వారికి రూ. 2,116లు, రెండో స్థానంలో గెలుపొందిన వారికి రూ. 1,116 నగదు బహుమతులు ప్రధానం చేయడం జరుగు తుందని వివరించారు. అనంతరం రోటరీ కమ్యూనిటీ హాలులో పేద మహిళలకు నెలకు సరిపడ నిత్యవసర వస్తువులను గవర్నర్ చేతుల మీదుగా రోటరీ క్లబ్ ప్రతినిధులు అందజేయించారు. ఈ కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, దోగుపర్తి వెంకట సురేష్, బి హేమంత్‌కుమార్, జీవై ప్రసాద్, డాక్టర్ ఐ బాబురావు, గుర్రం రాఘవరావు, శంకరరెడ్డి, ప్రభాకర్ విశ్వకర్మ, పూర్ణచంద్రరావు, జాగర్లమూడి సురేష్ తదితర రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇంచార్జి హనిమిరెడ్డి



అద్దంకి, మేజర్ న్యూస్: స్థానిక పురపాలక సంఘ కార్యాలయం నందు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం కి మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జి పానెం హనిమిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ



సందర్భంగా కార్యాలయానికి వచ్చిన ఆయనను కమిషనర్ శ్రీనివాసులు, చైర్ పర్సన్ ఎస్తేరమ్మ, పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, వైస్ చైర్మన్ పద్మేష్, అనంతలక్ష్మి, కౌన్సిలర్లు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం చైర్ పర్సన్ చాంబర్ లో వార్డులలో జరుగుతున్న, జరగాల్సిన అభివృద్ధి పనులపై సమావేశమయ్యారు.

## భారీ ర్యాలీగా ఒంగోలు బయలు దేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలులో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశంకు దర్శి నుండి భారీగా కార్యకర్తలు వెళ్లారు. పొదిలి రోడ్డు లోని రామాలయం వద్ద నుండి అద్దంకి రోడ్డులోని రెడ్డి కాంప్లెక్స్ వరకు నియోజక వర్గం ఇంచార్జ్ పుట్లూరి కొండారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం మేళా తాళాలతో పాదయాత్రను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గం ఇంచార్జ్ కొండా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఒంగోలుకు బయలు దేరి వెళ్లారు.

## మాల్యాద్రి కుటుంబాన్ని పరామర్శించిన ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ముత్తరాశిపాలెం లో ఇటీవల మృతిచెందిన చింతరబోయిన మాల్యాద్రి కుటుంబాన్ని టిడిపి కందకూరునియోజవకర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వర రావు పరామర్శించి మాల్యాద్రికి సంతాపం వ్యక్తం చేశారు. మాల్యాద్రి ఇంటికి వెళ్లి వారి భార్య అంజమ్మ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రుద్రబోయిన పోతురాజు, చింతరబోయిన నాగమల్లి, పంది మాల్యాద్రి, కొంగల నాగరాజు, రుద్రబోయిన రాజు, రుద్రబోయిన కృష్ణంరాజు, మోసంగి ప్రసాద్, రుద్రబోయిన రాజా, రామకృష్ణ, ప్రసాద్, సురేష్, బుజ్జి, బయ్యా రామచంద్ర, శివ కుమార్, బైనీడీ కార్తీక్ పాల్గొన్నారు.



## నేటి నుండి సమగ్ర శిక్ష ఉద్యోగుల పెన్‌ండౌన్



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ సిబ్బంది ఈనెల 16 నుండి 19 వరకు పెన్ డౌన్, మౌస్ డౌన్ చేయనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల విద్యాశాఖాధికారి, పలు ఉపా ధ్యాయ సంఘాలకు నోటీసు పత్రాలను అందజేస్తూ వారి మద్దతును కోరారు. తమ న్యాయమైన కోరికలు తీర్చని పక్షంలో ఈనెల 20నుండి నిరవధిక సమ్మెలో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. వారికి మద్దతుగా కంభం మండల ఏపీటీఎఫ్, యూటిఎఫ్, ఎస్టియు, టిఎన్‌యు తదితర ఉపాధ్యాయ సంఘాలు పూర్తి మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి, సమగ్ర శిక్ష అభియాన్ సిబ్బంది న్యాయమైన కోరికలు తీర్చాలని డిమాండ్ చేశారు.

## కోడిపందేలు, పేకాట ఆడితే కఠిన చర్యలు

### - ఎస్ఐ పులి రాజేష్



కంభం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా మండల ఎస్ఐ పులి రాజేష్ మాట్లాడుతూ ముందుగా కంభం మండల ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడలు అనే పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని మండల ప్రజలను హెచ్చరించారు. కోడిపందాలు, పేకాట నిర్వహుకులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జూదం అనే వ్యసనం ప్రజల జీవితాలను నాశనం చేస్తుంది, అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమని, కోడి పందాలు, కోడి కత్తులు తయారీదారులు పేకాట, నిర్వహకులపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని, కంభం మండలంలో పండుగ ముగింపు వరకు గట్టి నిఘా ఉంచడం జరుగుతుందని మండల ప్రజలు ఎవ్వరూ ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, సంతోషంగా మీ కుటుంబాలతో పండుగ జరుపుకోవాలని తెలిపారు.

## వైభవంగా ప్రసన్నాంజనేయునికి దశసహస్ర కదలిఫలార్చన



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం అమావాస్య సందర్భంగా స్వామివారికి దశసహస్ర కదళీఫలార్చన పూజ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాతఃకాల సుప్రభాతం, గోపూజ, బిందె తీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం, అలంకరణ జరిగాయి. అనంతరం వేద పండితులు, అర్చకులు, ఉభయ దాతలు వేద స్వస్తి మంగళ వాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ, వినాయక సుబ్రహ్మణ్య స్వామివారికి జీవద్వజ ఉష్ట్ర వాహనానికి నారికేళఫల సమర్పణ చేశారు. తదుపరి గణపతి పూజ, రిత్విక్వరుణ అనంతరం 11 ఆవృత్తములుగా దేవస్థాన వేద పండితులు, అర్చకులు పదివేల అరటి పండ్లతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారికి మహానివేదన పంచహారతులు కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా గుంటూరు పట్టణానికి చెందిన శ్రీ న్యూ మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ ప్రొప్రైటర్ పానకాల శ్రీనివాసరావు మరియు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు, అర్చకులు ఉభయ దాతలను, భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో సుభద్ర నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## టిడిపిలో చేరిన 16 కుటుంబాలు



గుడ్లూరు,మేజర్‌న్యూస్: గుడ్లూరు మండలం రావూరు పంచాయతీ పరిధిలోని మొండివారిపాలెం గ్రామానికి చెందిన 16 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపి కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుసమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఈ సందర్బంగా నాగేశ్వరరావు వారికి టిడిపి కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన ప్రళయకావేరి పోలయ్య, వాయిల భాస్కర్,వాయిల బాబు, ప్రళయకావేరి శ్రీకాంత్, వాయిల బాబు, వాయిల కుమార్, ప్రళయకావేరి గోవిందు, ప్రళయకావేరి వేడుకొండలు, వాయిల సూరి,వాయిల రమణయ్య, వాయిల రాము, వాయిల గోవిందు,కాటంగారి నరసయ్య, కాటంగారి రామకృష్ణ, ప్రళయకావేరి పోలయ్య, వాయిల బుజ్జయ్య లు టిడిపిలో చేరిన వారిలో ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొల్లప్రోలు హరిప్రసాద్, స్థానిక నాయకులు పోలుగంగు కృష్ణ, గొల్లప్రోలు లక్ష్మీనరసింహ, గొల్లప్రోలు సుబ్బారావు, అట్లా కోటయ్య, బొజ్జ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని గౌతమీ డిగ్రీ కళాశాలలో కెరిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ నరసరావుపేట వారి ఆధ్వర్యంలో గురువారం ఏడు సంవత్సరాల మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించారు. మూడో తరగతి నుంచి ఏడో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని అన్ని పాఠశాలల నుంచి 147 మంది పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రంలో అన్ని వసతులు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ.15వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.10వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ.5వేలు బహుమతులను ఈనెల 17న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా కెరిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ వారు అందచేయునట్లు తెలిపారు.



## మండల సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో కే.జలజాక్ష్మి పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు మండల సబ్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో తెలిపారు. కానీ ప్రతి సమావేశానికి మండస్థాయి అధికారులు రాకుండా కిందిస్థాయి సిబ్బంది హాజరవుతున్నారని అలా రావటం వల్ల కిందిస్థాయి సిబ్బందికి పూర్తి సమాచారం అందక సమావేశంలో ప్రజాప్రతినిధులు వాళ్ళు ఇచ్చే ప్రశ్నకు వీరి వద్ద నుంచి సరైన సమాధానం ఉండటం లేదని కావున కిందిస్థాయి సిబ్బందిని సమావేశాలకు పంపించకుండా మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో కోరారు. ఒకవేళ కింది స్థాయి సిబ్బందిని పంపించిన ఎడల మండల స్థాయి అధికారి పనితీరుపై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని ఎంపీడీవో తెలిపారు.

## 4వ యాదవ ఆత్మీయ సమ్మేళనం, నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని యాదవ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్-2024 ఆవిష్కరణ, ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం డాక్టర్ బి.వి.రంగారావు సూపర్ మార్కెట్ పైన గల ఫంక్షన్ హాల్లో తేదీ ఈనెల 13న శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. నియోజకవర్గంలోని యాదవ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, యాదవ సేవా సమితి సభ్యులు, యాదవ జెఏసి సభ్యులు, యాదవ పెద్దలు, యాదవ రాజకీయ నాయకులు, యాదవ మేధావులు, యాదవ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని డిపార్ట్మెంట్ నుంచి గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, రెవెన్యూ ఉద్యోగులు, పోలీస్ శాఖ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, మాజీ సైనికులు, యాదవ అడ్వకేట్స్, వివిధ ప్రభుత్వ రంగ ఉద్యోగులందరూ భారీ సంఖ్యలో పాల్గొనుచున్నారు. ప్రతి యాదవ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయగలరని నియోజకవర్గ అధ్యక్షులు రవికాంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య, ట్రెజరర్ పోలయ్యలు ఆహ్వానిస్తున్నారని తెలిపారు.

## గడువు లోపు హాస్పటల్స్ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేసుకోవాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 10న జరిగిన కలెక్టర్ సమావేశంలో వారి ఇచ్చిన ఆదేశాల మేరకు పి.సి.పి.యస్.డి.టి యాక్ట్ 1996 ప్రకారం జిల్లాలోని డయాగ్నస్టిక్ స్కాన్ సెంటర్లు, ఆసుపత్రులు పి.సి.పి.యస్.డి.టి.యాక్ట్ క్రింద రిజిస్ట్రేషన్ అందరూ తప్పనిసరిగా ఉండాలన్నారు. రిజిస్ట్రేషన్ ఉన్నవారు రెన్యువల్ క్రమం తప్పకుండా గడువు లోగా చేసుకోవాలని, లేనియాడలా చట్టరీత్య నేరముగా పరిగణించబడును. వారి రిజిస్ట్రేషన్ రద్దు పరచి ఆసుపత్రి సీల్ వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నిన్న జరిగిన కలెక్టర్ సమావేశంలో ప్రగతి నర్సింగ్ హెూమ్, కందుల ఓబుళరెడ్డి ఆసుపత్రులపై షోకాజ్ నోటీసులు కలెక్టర్ ఆదేశాల మేరకు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ భగీరధి యస్.సి.డి. నోడల్ అధికారి, డాక్టర్ నాగార్జున, డాక్టర్ సువర్ణ రాజు, సర్వే యస్.జి.ఓ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకిలో ఇంచార్జ్ హనిమిరెడ్డి విస్తృత పర్యటన

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణ శివారు ప్రాంతాలలో వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమి రెడ్డి గురువారం సాయంత్రం విస్తృతంగా పర్యటించారు. ఇటీవల పత్రికలలో వచ్చిన ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం కథనాలకు ఆయన స్పందించారు. సింగరకొండ వద్ద గల 99 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహం వెనుక వైపున, ఊర చెరువు కట్ట అభివృద్ధి పనులను, నల్లవాగు ప్రాంతాలను ఎమ్మార్వో సుబ్బారెడ్డి,



మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఎవరు ఆక్రమించినా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కు సూచించారు. అనంతరం టిడ్కో గృహాలను సందర్శించారు. గృహాల వద్ద సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరై



ఉన్నాయని అయితే అందుకు 50 సెంట్ల స్థలం అవసరం ఉన్న విషయాన్ని ఇన్చార్జి దృష్టికి కమిషనర్ శ్రీనివాసులు తీసుకువచ్చారు. స్థలం విషయమై పరిశీలన చేయవలసిందిగా తహసిల్దార్ సుబ్బారెడ్డికి ఇన్చార్జి సూచించారు. ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, కోట శ్రీనివాస్ కుమార్, గూడా శ్రీనివాస్ రెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు, కన్నెబోయిన బాల వీరయ్య, వైకుంఠం రవి, రాఘవరెడ్డి, జమ్మలమడక హనుమంతరావు, తదితరులున్నారు.

# మోడీ, జగన్ పాలనలో యువత దగా....



నమ్మించి మోసం చేసిన బిజెపి, వైసిపీకి బుద్ధి చెప్పాలి

ఏపి అభివృద్ధి, ప్రత్యేక హోదా పట్టించుకోని పార్టీలను సాగనంపాలి

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యం

'ఇందిరమ్మ రాజ్యం - ఇంటింటా సౌభాగ్యం' నినాదంతో ప్రజల్లోకి

మీడియాతో కాంగ్రెస్ ఏపీ ఇన్‌చార్జ్ ఠాగూర్, అధ్యక్షులు రుద్రరాజు

ఒంగోలులో యువజన కాంగ్రెస్ భారీ ర్యాలీ, అద్దంకి బస్టాండ్ వద్ద బహిరంగ సభ





ఒంగోలు, మేజర్‌న్యూస్ :కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఏపిలో సిఎం జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగ యువతను నమ్మించి మోసం చేశారని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా వారి భవిష్యత్తును అంధకారం చేశారని కాంగ్రెస్ ఏపీ ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాగూర్, రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. గురువారం ఒంగోలు వచ్చాన రాష్ట్ర నేతలు ముందుగా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ముందుగా పార్టీ కార్యాలయం చేసిన రాష్ట్ర నాయకులకు జిల్లా డిసిసి అధ్యక్షుడు ఈదా సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఐసిసి ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్, రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ విడిపోయిన సందర్భంగా ప్రత్యేక ప్యాకేజీ ప్రత్యేక హెూదా విశాఖ రైల్వే జోన్ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పూర్తి హామీ ఇచ్చిందని, ఈ 10 సంవత్సరాల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ తర్వాత అధికారంలో ఉన్నప్పుడు వాటి గురించి పోరాటం చెయలేదని అన్నారు. వైసీపీ ఎంపీలు ఎక్కువ మంది సభ్యులు ఉంటే హెూదా తెస్తామని చెప్పిన జగన్ ప్రభుత్వం మెజార్టీ ఉన్న తర్వాత ఎందుకు మాట్లాడలేకపోయింది అని అన్నారు. జగన్ ప్రభుత్వం బిజెపికి ఎన్డీఏలో తెర వెనక మద్దతు ఉందని విమర్శించారు. రాజశేఖర్ రెడ్డి మరణం ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని, గతంలో మాట్లాడిన జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు మాట్లాడలేదు, వారి బాబాయి వివేకానంద హత్య గురించి ఎందుకు ఇప్పుడు మాట్లాడటం లేదు అంటే మాకు కూడా సందేహాలు ఎక్కువవుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పించాలని యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే యువజన భేరీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఒంగోలు రావడం జరిగిందని ఆయన తెలియజేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం నుంచి ఆయన కుమార్తె వైఎస్ షర్మిల రెడ్డి పార్టీలో చేరిందని ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ గర్గ్ రాహుల్ గాంధీ సోనియా గాంధీ సూచనల మేరకు నడుచుకుంటామని ఆంధ్రప్రదేశ్లో మరల పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని అందులో భాగంగానే చాలామంది లౌకికవాదానికి కట్టుబడిన వారు తిరిగి పార్టీలోకి చేరుతున్నారని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నిన్న కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయనకు స్వాగతం పలికారు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అని నినాదంతో ప్రజల్లోకి వెళతామని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, సిరివెళ్ల ప్రసాద్ వీరప్పన్ జెడి శీలం మస్తాన్ గౌతం పద్మశ్రీ రామారావు మధు, కోర్రి వినయ్ కుమార్, సంజీవ్ రెడ్డి, శ్రీపతి సతీష్, ఉందండి మల్లికార్జున్, ప్రసన్నకుమార్ రాజు, నాగలక్ష్మి, శివార్జున్, దాసరి రవి, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

**నగరంలో భారీ ర్యాలీ...బహిరంగ సభ....**

పశ్చిమ ప్రాంతం ఎర్రగొండపాలెంకు చెందిన డాక్టర్ అనిల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయనతో పాటు 250 మంది అనుచరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే మార్కాపురం నుంచి కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కలెక్టరేట్ చర్చి సెంటర్ వద్ద నుంచి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అద్దంకి బస్టాండ్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ పాదయాత్రలో పాల్గొన్నారు . అనంతరం అద్దంకి బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకలుఉ సిరివెళ్ల ప్రసాద్, మెయ్యప్పన్, పద్మశ్రీ, జాంగా గౌతమ్, కొరివి వినయ్ కుమార్, రాకేష్ రెడ్డి, తాంతియాకుమారి, రామారావు, దివార్జున్, రవి తదితరులు పాల్గొన్నారు.







ధనుర్మాస వ్రత మహెూత్సవం 27వ పాశురం కూడారై అను పాశురం పురస్కరించుకుని శ్రీ హరిహర క్షేత్రం, శ్రీవారి ఆలయంలో గంగాలోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శాశ్వత కైంకర్య పోషకులు పువ్వాడ లక్ష్మీనరసింహస్వామి, మాధవీలత, పువ్వాడ శ్రీమన్నారాయణ, కవిత, ఆలయ ధర్మకర్తలు శిద్దా లక్ష్మీపద్మావతి, ఆర్యవైశ్య మహిళలు భక్తులు పాల్గొన్నారు.





# రాబోయేది వైకాపా.. కాబోయే ఎమ్మెల్యే శివన్న: జంకె

**దర్శిలో హోరాహోరీగా ఎడ్ల బల ప్రదర్శన**



దర్శి, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల్లో అఖండ విజయం సాధించి జగనన్న ముఖ్యమంత్రి అవుతారని, దర్శిలో శివన్న ఎమెల్యేగా గెలవబోతున్నారని వైకాపా రాష్ట్ర యూత్ అధ్యక్షులు శాప్ నెట్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. దర్శిలో జాతీయ స్థాయిలో ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన రెండో రోజు పోటీలను బైరెడ్డి ప్రారంభించారు. రాష్ట్రాన్ని జగన్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, చంద్రబాబు చెప్పే మాటలను ప్రజలు నమ్మేస్థితి లో లేరని అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనతా జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రం ప్రగతి పథంలో నడవాలన్నా, అభివృద్ధి చెందాలన్న జగన్‌తోనే సాధ్యమవుతుందన్నారు. సేవా కార్యక్రమాలతో బూచేపల్లి కుటుంబం ముందుంటుందనిన్నారు. జిల్లా వైకాపా అధ్యక్షులు, మాజీ ఎమెల్యే జంకె వెంకట రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్, దర్శిలో బూచేపల్లి కుటుంబం ప్రజల మనస్సులో నిలిచిపోయారని అన్నారు. ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనను ఏర్పాటు చేసి దర్శికి శోభ తీసుకొచ్చారన్నారు. చివరిరోజు ఎడ్ల బల ప్రదర్శనలు హోరాహోరీగా జరిగాయి. విద్యుత్ ప్రభను ఎర్పాటు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

**చంద్రబాబు పొలిటికల్ మాస్టర్: బైరెడ్డి**

చంద్రబాబు ఒక సంకలో కాంగ్రెస్, మరో సంకలో బిజెపిని పెట్టుకొని డ్రామాలు ఆడుతున్న పెద్ద పొలిటికల్ మాస్టర్ చంద్రబాబు అని, ఆయన మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాబోయేది కూడా వైకాపా అని ఆ పార్టీ యూత్ అధ్యక్షులు, శాప్ నెట్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. దర్శిలో బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె కుమారుడు శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన రెండో రోజు పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో బైరెడ్డి మాట్లాడుతూ ఉద్యగ క్యాలెండరు అని చెప్పి ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, చంద్రబాబు ఆసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో 1.25 లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక నాయకులు సీఎం జగనన్న అన్నారు. చంద్రబాబు వైకాపా ఎమెల్యే, ఎంపి అభ్యర్థులను ఆయనే చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని అడ్డుపెట్టుకొని ప్రభుత్వాన్ని, జగన్‌ను తిట్టమని దూతలు ద్వారా చెప్తున్నాడన్నారు. రాష్ట్రంలో అసైన్ మెంట్ భూములకు జగన్ చట్టబద్దత కల్పించి వాళ్ళు అమ్ముకునే విధంగా చట్టాలు చేశారని తెలిపారు. విజేతలకు మంత్రి మేరుగ నాగార్జున బహుమతులు అందజేశారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.











## ఉపాధి పనుల్లో కొమరోలు మండలం భేష్

### - సామాజిక తనిఖీ ప్రజావేదికలో పిడి సీనారెడ్డి

కొమరోలు, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పనుల్లో కొమరోలు మండలం బేష్ అని పిడి సీనా రెడ్డి సోమవారం నాడు కొమరోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో తెలియజేశారు. ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో డి నరసయ్య అధ్యక్షత వహించారు. అనంతరం సామాజిక తనిఖీ బృందం వారు ఆయా పంచాయతీలో నిర్వహించిన తనిఖీ నివేదికలను పంచాయతీల వారీగా సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీడీ మాట్లాడుతూ ఎంపీడీవో డి.నరసయ్య ప్రోగ్రాం ఆఫీసర్‌గా ఉన్న ఏ మండలంలోనైనా రికార్డుల నిర్వహణ పనుల పర్యవేక్షణ సక్రమంగానే ఉంటుందని ప్రత్యేకంగా దాని గురించి చెప్పాల్సిన అవసరం ఏమి లేదని దీనిని బట్టి ఎంపీడీవోకు గతంలో చాలా మార్లు ఉత్తమ ఎంపీడీవోగా ప్రశంసలు అందజేయడం కూడా జరిగిందని ఆయన తెలియజేశారు. అలాగే ప్రస్తుతం సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన నివేదికలో ఫీల్డ్ స్థాయిలో చిన్న చిన్న కరెక్షన్లు, పొరపాట్లు మినహాయించి ఎటువంటి సమస్యలేమీ లేవని ఇకముందు అవి కూడా లేకుండా చూసుకుంటే బాగుంటుందని సిబ్బందికి సూచించారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ అమూల్య, జడ్పిటిసి వెంకట్ నాయుడులు మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బంది మండలంలో మెరుగైన పనులు చేసి జిల్లాస్థాయిలో అధికారుల ద్వారా కొమరోలు మండలానికి మంచి పేరు తీసుకు వచ్చినందుకు అభినందిస్తూ ఇకముందు జరగబోయే పనుల్లో కూడా ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా ఇదే లాగున చేయాలని అలాగే పనులు గుర్తించేటప్పుడు ప్రజా ఉపయోగకరమైన పనులను గుర్తించి ఉపాధి కూలీలకు మేలు జరిగేలా వలసలు లేకుండా ఉండేలా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ విజిలెన్స్ ఆఫీసర్ ఝాన్సీ, ఏపీ డిఎస్ భాస్కరరావు, ఎస్ఆర్పి సుబ్బారావు, ఏఈలు కిరణ్, వెంకటేశ్వరరావు,ఈవోఆర్డి ఆదామ్ షఫీ, ఏపీవో మహాలక్ష్మి, ఉపాధి హామీ సిబ్బంది ఈసీ, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

# రసవత్తరంగా భారతదేశ టి20 క్రికెట్ పోటీలు

పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని కొండమంజులూరు లో గత మూడు రోజులుగా కొండ మంజులూరు క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న హనుమ రెడ్డి జాతీయస్థాయి క్రికెట్ టి20 పోటీలు గురువారం రసవత్తరంగా జరుగుతున్నాయి. ఈ పోటీలను తిలకించేందుకు దూరప్రాంతాల నుండి వందలాది మంది క్రీడాభిమానులు వచ్చారు. ప్రత్యక్షంగా రాలేని వారికోసం యూట్యూబ్ లింకు ద్వారా క్రికెట్ పోటీలను ప్రదర్శిస్తున్నామని , మూడు రోజులకే 35 వేల మంది పైగా ప్రేక్షకులు ఆన్లైన్లో జాతీయస్థాయి క్రికెట్ పోటీలను వీక్షించారని టోర్నీ చైర్మన్ కరణం స్వామి తెలిపారు.అభిమానుల కేరింతలు ,డీజేల సౌండ్ల మధ్య క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఐపీఎల్ తరహాలో చీర గర్ల్స్ నృత్యాలు అందర్నీ ఆకర్షిస్తున్నాయి. గురువారం మస్తాన్ లేవెన్ ఝూరండ్, మజ్దూర్ లేవెన్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్లో మొదట టాస్ గెలిచిన





ఝూర?ండ్ జట్టు, నిర్ణీత 20 ఓవర్లకు 10 వికెట్లు కోల్పోయి,191 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ చేసిన బెంగళూరు జట్టు,12.5 ఓవర్లలో ఆల్ అవుట్ అయ్యి,126 పరుగులు చేసింది. బెంగళూరు జట్టుపై ఝూర?ండ్ జట్టు 65 పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్లో జార?ండ్




జట్టుకు చెందిన అనికోటి డాని 30 బంతుల్లో 60 పరుగులు, రితీష్19 బంతుల్లో 35 పరుగులు చేసి జట్టు విజయానికి తోడ్పడ్డారు. అదే జట్టుకు చెందిన హరీష్ రెడ్డి 3 ఓవర్లు బౌలింగ్ చేసి 26 పరుగులు ఇచ్చి, నాలుగు వికెట్లు తీశాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కి ఎంపికయ్యాడు. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్, ఎం ఎ కే క్రికెట్ క్లబ్ బెంగళూరు, ఒంగోలు బుల్స్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్ లో మొదట టాస్ గెలిచిన బెంగళూరు జట్టు, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఒంగోలు బుల్స్ జట్టు 18 ఓవర్లకే ఆల్ అవుట్ అయ్యి,134 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో బెంగళూరు జట్టు ఒంగోలు జట్టుపై 121 పరుగులు తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో బెంగళూరు జట్టుకు చెందిన ఒక క్రీడాకారుడు సెంచరీ చేయగా ,మరొకరు హాఫ్ సెంచరీ చేసి ప్రత్యర్థి బౌలర్లకు చెమటలు పట్టించారు. బాలు బాలుకు సిక్స్ లు ఫోర్లు ,కొడుతూ తాహ అనే క్రీడాకారుడు 47 బంతుల్లో104 పరుగులు చేసి ,జట్టుకు తిరుగులేని విజయాన్ని అందించి, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కు ఎంపికయ్యాడు.

## ఉద్యోగావకాశాలు పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : యువతకు ఉద్యోగావకాశాలు పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసిందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ బంగాళా నందు ఆన్లైన్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ వెబ్సైట్ పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాల సమాచారం తెలుసుకుని ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధంగా కొత్త వెబ్ సైట్ పోర్టల్ అందు బాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఆన్లైన్లో ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ వెబ్సైట్ ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసిందన్నారు.. ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాల సమాచారం.



తెలుసుకుని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే విధానానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గతంలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ నమోదులో సీనియార్టీని బట్టి ఉద్యోగాల భర్తీ జరిగేదన్నారు ఇప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వెబ్ పోర్టల్ లు అభివద్ధి చేయడం యువతకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. టెన్త్ దగ్గర నుంచి డిగ్రీ, వరకు డిప్లమో ఏది చేసినా సరే ఈ పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలు వెంటనే తెలుసుకోవచ్చన్నారు. ఎంప్లాయిమెంట్ కార్డు లాగిన్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సదుపాయం కల్పించినట్లు తెలిపారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి టి. భరద్వాజ్ మాట్లాడుతూ ఇంజనీరింగ్, ఎంబీఏ, డిగ్రీ కోర్సులు సహా ఐటీ, టెక్నికల్ రంగాలకు యువత ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో వారి అవసరాలకు పెద్దపీట వేస్తూ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ వెబ్ పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్ వాడీలతో చర్చలు జరపాలని రాస్తారోకో

### - సంజాయిషీ నోటీసులు ఇవ్వడం దారుణం

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గడియారం స్థంభం సెంటర్‌లో అంగన్‌వాడీల సమ్మెని ప్రభుత్వం చర్చలు జరిపి, వేతనాలు పెంచి పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెల్లంపల్లి ఆంజనేయులు కోరారు. 31వ రోజు సమ్మెలో భాగంగా కల్వకుంట్ల బాలమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్ వాడీలకు సంజాయిసీ నోటీసులు పంపిస్తుందని, ఎస్మా చట్టం ప్రయోగించామని, అర్ధరాత్రి 10 గంటల వరకు దర్శి డి.పి.ఓ ఆఫీసులో ఉండి బెదిరింపులు చేస్తూ, అంగన్‌వాడీ భర్తలు, అధికార పార్టీ నాయకుల ద్వారా ఇలా అధికారులు బెదిరించడం ప్రభుత్వ దివాళా కోరుతనానికి నిదర్శనం అని విమర్శించారు. సమ్మె శిబిరం వద్ద సభ జరిపి, పట్టణం ప్రధాన రహాదారులలో అంగన్‌వాడీలు, ఆయాలు ప్రదర్శన జరిపి గడియారం స్థంభం సెంటర్‌లో రాస్తారోకో జరపగా ట్రాఫిక్ నిలిచిపోయింది. సమ్మెని వేతనాలు పెంచే వరకు కొనసాగుతుందని, ప్రభుత్వ నోటీసులకు



బయపడేది లేదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షరాలు నాయకులు తిరపతమ్మ, ప్రశాంతి, నాగమణి, సుజాత, రంగమ్మ, ఫాతిమా, వెంకటరమణ, విశ్వవాణి, సుబ్బమ్మ, లక్ష్మీదేవి, రైతు, సిఐటియు నాయకులు ఏడు కొండలు, వెంకటేశ్వరరావు, తాండవ రంగారావు పాల్గొన్నారు.

## జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు రావూరి లక్ష్మయ్య ఆధ్వర్యంలో అమృత హార్ట్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వి. కేశవ కుమారుడు డాక్టర్ వరుణ్ మిత్ర



ఎండిడి ఎం కార్డియాలజిస్ట్‌చే నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను ఒంగోలు అమృత హార్ట్ హాస్పిటల్లో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు డాక్టర్ వరుణ్ మిత్ర ఎండి డిఎం కార్డియాలజిస్ట్‌ను దుశ్యాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు డాక్టర్ బండి కట్ల వీరబ్రహ్మాచార్యులు, ప్రధాన కార్యదర్శి నూతక్కి మల్లేశ్వరరావు, కోశాధికారి రంగు రంగనాయకులు గౌరవ సలహాదారు వడ్లమాని వీరయ్య, ఉపాధ్యక్షులు పచ్చవ హర్నాథ్, చామర్తి డోలానంద, ప్రసాద్, గోనుగుంట సుధా శ్రీనివాస్, కందుకూరి పూర్ణచంద్రరావు, తాటికొండ పవన్ కుమార్, కలబందలపాటి శ్రీకాంత్, సానల వీరాంజనేయులు, హాస్పిటల్ డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై ప్రభుత్వం నిర్బంధాన్ని విడనాడాలి - ప్రజా సంఘాల డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గత నెల రోజులకు పైగా వీరోచితంగా పోరాడుతున్న అంగన్వాడి అమ్మలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బొమ్మతోటి రఘురాం, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. అంగన్వాడీల ఉద్యమానికి ప్రజా మద్దతు కూడా గట్టేందుకు కరపత్రాలు వేసి విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఆ కరపత్రాలను స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఈరోజు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందుగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యూటీని, కనీస వేతనాన్ని ఇవ్వాలని, గత నాలుగున్నర ఏళ్లుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేసి, ప్రభుత్వం కనీసంగా కూడా స్పందించనందున తప్పనిసరి పరిస్థితుల్లోనే వారు సమ్మెకు వెళ్లారని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం జరుగుతున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి నిత్యం అంటున్నారని, అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు పెత్తందారులా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం వారి సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ప్రత్యక్ష ఉద్యమాల్లోకి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నిరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు, ఐద్వా నాయకురాలు పొనకల రజిని, తదితరులు పాల్గొన్నారు.

### ఆడుదాం ఆంధ్ర పోటీలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టినట్టు మండల ఎంపీడీవో కే.జలాజాస్మి ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. వాలీబాల్ క్రికెట్, షటిల్, ఖోఖో లాంటి ఆటలు నిర్వహించినట్లు ఎంపీడీవో తెలిపారు. చంద్రపాలెంలో ఆటోల ప్రదేశం సందర్శించి క్రీడల్లో ఉత్సాహం కొరకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఎంపీడీవో తెలిపారు.

# ప్రజలకు చేరువు గా సచివాలయ వ్యవస్థ: మంత్రి నాగార్జున





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహ న్ రెడ్డి సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున అన్నారు.గురువారం మండలం పరిధిలోని ఐలవరం గ్రామంలో నూతన సచివాలయం మరియు వెల్నెస్ కేర్ సెంటర్, రైతు భరోసా కేంద్రాలను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు మంత్రి మేరుగ నాగార్జున వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు లు ప్రారంభిం చారు.ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి నాగార్జున మాట్లాడుతూ ప్రజలకు అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సదుద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాలంటరీ మరియు సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేశారు అన్నారు. ఐలవరం చేనేత కార్మికులకు అవసరమైన రూ 30లక్షలు విలువ కలిగిన 100 మగ్గాలు మరియు 102 విద్యుత్ రాట్నాలను అందించటం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గ్రామానికి గ్రామ విద్యుత్ ఆధునికరణ పనులకు రూ 76 లక్షలతో పనులను ప్రారం భించినట్లు తెలిపారు. ప్రజలకు ప్రస్తుతం అమల వుతున్న సంక్షేమ పథకాలన్నీ అమలు కావాలంటే మరల జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజల పైన ఉందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు మరియు మాజీ శాసన సభ్యులు దేవినేని మల్లికార్జున రావు లు అభిప్రాయ పడ్డారు. సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ బీసీ వర్గాలకు 56 కర్పోరేషన్ లు ఎర్పాటు చేసి అదుకున్నా ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే చెందుతుందన్నారు.నాగార్జున చొరవతో నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాయని మంత్రి నాగార్జున నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి అని ఆయన అ న్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావూరి లలిత మల్లేశ్వరరావు, జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి బాలాజీ ఎంపీ టీసీ లు మురుగుడు శ్రీనివాసరావు, నన్నెపాముల చం టి గ్రామ సర్పంచ్ మాచర్ల హేమ సుందరరావు మరి యు సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి




రేపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండి సమాజాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రెవిన్యూ డివిజనల్ అధికారిని బి.ఎస్. హెలి షారోన్ అన్నారు గురువారం స్థానిక మౌంట్ పోర్ట్ స్కూల్ 24 వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్డిఓ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఉందని పతి తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తపన పడుతున్నారని వారి కష్టాన్ని ప్రతి విద్యార్థి గుర్తించి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని ఆమె కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంతో పోరాడాలంటే చదివే




అత్యుత్తమ ఆయుధమని ఆ ఆయుధాన్ని ప్రతి విద్యార్థి ఇష్టపూర్వకంగా ఆస్వాదించాలని సూచించారు. విద్యను ఎవరు దొంగలించలేరని ఎవరి సత్తా వారు చాటుకుని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు సమాజాభివృద్ధికి ఉపయోగపడే విధంగా విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఎంత చదివిన సమాజం పట్ల అవగాహన లేకపోతే ముందుకు సాగలేరని గుర్తించి అన్ని రంగాల లో విద్యార్థులు దూసుకుపోయే విధంగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నామని తెలిపారు. అటు క్రీడల్లో కూడా పాఠశాలలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తద్వారా పాఠశాల క్రీడాకారులు ఎన్నో బహుమతులు కూడా సొంతం చేసుకున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు నృత్యాలు ఎంతగానో ఆకర్షించాయి ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంక్రాంతి వచ్చింది తుమ్మెద సరదాలు తెచ్చింది తుమ్మెద- ఇది పాత పద్ధతి

బాపట్ల, మేజర్‌న్యూస్: సంక్రాంతి అంటేనే ముగ్గుల ముంగిళ్ళు, పిండి వంటలు కాదు కోడిపందాలు కూడా? కోడి పందాలు లేకుండా సంక్రాంతి పూర్తికాదు అంటారు రెండు తెలుగు రాష్ట్రాల్లోని కోడి కోడిపందాల ప్రేమికులు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి గుంటూరు జిల్లా లో ఈ కోడి పందాలు లేకుండా సంక్రాంతి ముగియదు. ఇక ఇక్కడ సంక్రాంతి వస్తే పందెం కోళ్ల విలువ లక్షల్లో పలుకుతుంది. ఈ ప్రాంతానికి చెందిన పలువురు రాజకీయ నేతలు ప్రత్యేక అనుమతులు తీసుకొని మరి కోడి పందాలు నిర్వహిస్తారు. కోడి పందాల నిర్వాహణ కోసం ఏకంగా బరులు ఏర్పాటు చేస్తారు. అనంతరం చుట్టూ వందలమంది చూస్తుండగా పుంజులు పందెంలోకి దిగుతాయి. రక్తం కారుతున్న ఆ కోళ్లు వెన్నకి తగ్గవు. ప్రాణం పోయేవరకు పోటీ పడుతూనే ఉంటాయి.ఆ రెండు కోళ్ళల్లో ఓ కోడి నెలకొరిగేవరకు పందెం సాగిడుతూనే ఉంటుంది.అయితే ఈ సారి మాత్రం సంక్రాంతి వచ్చింది తుమ్మెద సరదాలు తెచ్చింది తుమ్మెద అంటూ కోడిపందాలు వేస్తే తాటతీయ్య మంటోంది హైకోర్టు. సంక్రాంతికి కోడి పందాలు వేయడం అనేది ఆనవాయితీ అని ఎవరైనా కోడి పందాల జోలికి వెళ్తే శిక్షలు తప్పవంటోంది హైకోర్టు. కోడి పందాలు, జూదం, అక్రమ మద్యం విక్రయాన్ని అడ్డుకోవడం లో



ఉన్నతాధికారులు విఫలం అవుతున్నారని పలువురు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు హై కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. కోడి పందాలకు అనుమతులు ఇవ్వొద్దని గతంలో ఇచ్చిన ఆదేశాలకు కట్టుబడాలని జిల్లా పోలీసు యంత్రాగానికి , ఉన్నతాధికారులకు ఆదేశాలను జారీ చేసింది. ఆదేశాలను ఉల్లఘించి ఎవరైనా సంప్రదాయం పేరుతో కోడికి కత్తి కట్టి కోడి పందాలు నిర్వహిస్తే జంతు హింస నేరం కింద చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించింది. ఎదురుచూస్తూ ఉండండి కోర్టు ఆదేశాలు పాటిస్తారో అనాదిగా వస్తున్న సాంప్రదాయాన్ని పాటిస్తారో?



# ఎస్మా ప్రయోగించడం నియంతృత్వ పాలనకు పరాకాష్ఠ

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: అధికార కుర్చీ కోసం అంగన్వాడి ఉద్యోగులకు జీతాలు పెంచుతానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ దిశగా అడుగులు వేయకపోగా వారి సమస్యల కోసం 31 రోజులుగా న్యాయ పోరాటం చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులపై ఎస్మా ప్రయోగించడం జగన్ నియంతృత పాలనకు పరాకాష్ట లాంటిదని ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల శిబిరంలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల న్యాయబద్ధమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. గత 31 రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించడం మంచిది కాదన్నారు. అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న న్యాయబద్ధ ఆందోళనపై నిషేధం విధిస్తూ, అంగన్వాడి సేవలను అత్యవసర సర్వీసుల క్రిందకి తీసుకోస్తూ జీవో నెంబర్ 2ను తీసుకురావడం, ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం ఏమాత్రం సమంజసం కాదని సుదర్శన్ అన్నారు. అంగన్వాడీలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పనికి తగిన వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమ్మె చేసిన కాలానికి వేతనంలో కోత విధించడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. నియంతృత్వ పోకడలతో ప్రజా ఉద్యమాలను అనచలేరని అంగన్వాడీల న్యాయ పోరాటానికి ఆమ్ ఆద్మీ పార్టీ మద్దతు తెలియజేస్తుందని ఆయన అన్నారు. తమ పార్టీ రాష్ట్ర శాఖ నుండి అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రికి ఉత్తరాల ద్వారా తెలియచేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వారి సమస్యల పరిష్కారానికి సామరస్య చర్చలు జరిపి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ ఆద్మీ జిల్లా నాయకులు జి.దానియేల్, కె.నవీన్ తదితరులు పాల్గొన్నారు.